


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 232 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 30 డిసెంబర్ 2025 | వెల : 4/-




## సీఎం రేవంత్‌కు షేక్‌హ్యాండ్ ఇచ్చి
# వెళ్లిపోయిన కేసీఆర్

- మూడోసారి అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్..
- బీఆర్ఎస్ఎల్పీలో ఎమ్మెల్యేలతో భేటీ
- కృష్ణా జలాల పంపిణీపై జరగనున్న శీతాకాల సమావేశాలు రణరంగాన్ని తలపించే అవకాశాలున్నాయి.

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం అయ్యాయి. సమావేశాలకు హాజరైన ప్రతిపక్ష నేత కేసీఆర్.. పట్టుమని అరగంట కూడా ఉండకుండా వెళ్లిపోయారు. అయితే ఈలోపే సభలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. మూడోసారి అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. బీఆర్ఎస్ఎల్పీలో ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ఆపై శాసన సభ ప్రారంభం అయ్యి.. జాతీయ గీతం ఆలాపన దాకా ఉన్నారు. అంతకంటే కాస్త ముందు.. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేత వద్దకు వెళ్లి పలకరించారు. - మిగతా3లో

## ప్రతిపక్ష పార్టీల వైఖరిని
# ఎండగట్టాలి



- బీఆర్ఎస్ ఉనికిని కాపాడుకునే పనిలో ఉంది: సీఎం రేవంత్‌రెడ్డి
- వ్యూహ ప్రతివ్యూహాలను సిద్ధం చేసిన సర్కార్
- ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ అస్త్రశస్త్రాలు
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు సహా, నదీజలాల అంశంపై శాసనసభా వేదికగా బీఆర్ఎస్‌ను ఎండగట్టేందుకు సీఎం ఆదేశాలు
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించిన రేవంత్‌రెడ్డి
- జూరాల నుంచి అయితే తక్కువ ఎత్తుకే ఎత్తిపోయవచ్చు

హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీల వైఖరిని ఎండగట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. విపక్షాల విమర్శలను తిప్పికొట్టే వ్యూహ ప్రతివ్యూహాలను సిద్ధం చేసింది. కృష్ణా, గోదావరి నీటి వాటాల పంపిణీపై దీటుగా సమాధానమిచ్చేందుకు సన్నద్ధమైంది. రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు, జీహెచ్ఎంసీ విస్తరణ తదితర అంశాలపై చర్చకు సమాయత్తమవుతోంది. అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొట్టేందుకు అధికార కాంగ్రెస్ అస్త్రశస్త్రాలను సిద్ధం చేసింది. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు సహా, నదీజలాల అంశంపై శాసనసభ వేదికగా బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టేలా సమగ్ర సమాచారాన్ని - మిగతా3లో



## అరావళి'పై 'సుప్రీం' స్టే
## పాత ఉత్తర్వుల నిలిపివేత

- గత నవంబర్ 20న సుప్రీంకోర్టు.. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ సూచించిన నిర్వచనాన్ని ఆమోదించింది.
- స్థానిక భూతలానికి 100 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలనే అరావళి శ్రేణిగా గుర్తించాలి
- కేవలం ఎత్తును ప్రాతిపదికగా తీసుకుంటే, దాదాపు 90 శాతం అరావళి ప్రాంతం రక్షణ కోల్పోతుంది



## పాకిస్థాన్‌లో
## కొత్త టెర్రరిస్ట్ లీడర్

- హఫీజ్, మసూద్ పనికిరారని భావిస్తున్న పాక్ ప్రభుత్వం
- ముఖాలు మార్చుకుంటున్న పాకిస్థాన్ టెర్రరిజం
- తెరపైకి కొత్త ఉగ్ర నేత యాకూబ్ షేక్
- యాకూబ్ ను 2012లోనే ఉగ్రవాదిగా గుర్తించిన అమెరికా

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఎక్కడున్నా పంపించేస్తాం

- పొరుగు దేశం నుంచి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు
- ఆ ఓటుబ్యాంకును రక్షించుకునేందుకే ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోంది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## ఏడు రోజులు
# రణరంగమే

- జనవరి 2 నుంచి 7వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు
- స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం
- 15 రోజులు సమావేశాలు జరపాలని పట్టుపట్టాం
- 32 అంశాలపై చర్చించాలని కోరాం : బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- రేపట్నుంచి జనవరి 1 వరకు సమావేశాలకు విరామం
- రెండు గంటలు సాగిన శాసనసభ



హైదరాబాద్

శాసనసభ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలుత ఇటీవల మరణించిన దివంగత మాజీ ఎమ్మెల్యే, మండలి సభ్యులకు సభ సంతాపం ప్రకటించింది. అనంతరం పలు ఆర్డినెన్స్‌లను ఉభయసభల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రశ్నోత్తరాలు రద్దు చేసిన స్పీకర్ జీరో అవర్‌ను కొనసాగించగా పలువురు సభ్యులు తమ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించారు. బీఏసీలో శాసనసభ సమావేశాలు జనవరి 2 నుంచి 7 వరకు జరపాలని నిర్ణయించారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో తొలిరోజున దివంగత మాజీ ఎమ్మెల్యేలు రాంరెడ్డిదామోదర్‌రెడ్డి, కొండా లక్ష్మారెడ్డిలకు సంతాపం తెలిపింది. అనంతరం స్పీకర్ జీరో అవర్ నిర్వహించారు. శాసన మండలిలో మాజీ ఎమ్మెల్సీలు మాధవరం - మిగతా3లో



## ఢిల్లీని కమ్మేసిన పొగమంచు..

- విమాన, రైలు సేవలపై ప్రభావం..
- రెడ్ అలర్ట్ ఇష్యూ చేసిన ఐఎండీ
- అతిసమీపంలో వెళ్తున్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితి
- ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు రాకపోకలు సాగించే దాదాపు 128 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి

## ఇలా చేస్తే
# పదవులు ఊస్ట్!



- సర్పంచి, ఉప సర్పంచిలకు హెచ్చరిక
- సర్పంచి, ఉప సర్పంచిలకు చెక్ పవర్
- పంచాయతీ అవసరాలు, అభివృద్ధికి ఖర్చు చేసే ప్రతి రూపాయికి ఇద్దరి ఆమోదం తప్పనిసరి
- పొరపాటు చేస్తే ఒక్కోసారి ఇద్దరి పదవులకు ఎసరు
- నగదు రూపంలో కాకుండా ఆన్‌లైన్ చెల్లింపులకే ప్రాధాన్యం

హైదరాబాద్

తెలంగాణ పంచాయతీ పాలకవర్గంలో సర్పంచి, ఉప సర్పంచికి సంయుక్తంగా చెక్ పవర్ ఉంటుంది. పంచాయతీ అవసరాలు, అభివృద్ధికి ఖర్చు చేసే ప్రతి రూపాయికి ఇద్దరి ఆమోదం కచ్చితంగా ఉండాలి. ఐతే ఇద్దరి సంతకాల చుట్టూ జరిగే రాజకీయాలు, పొరపాట్లు ఒక్కోసారి వారిద్దరి పదవులకే ఎసరుపెడతాయి. చెక్ పవర్ అనేది ప్రజాధనాన్ని రక్షించేందుకు ఇచ్చిన నమ్మకం. ప్రతి పైసా ఖర్చుకు గ్రామ సభ తీర్మానం కచ్చితంగా ఉండాలి. నగదు రూపంలో కాకుండా ఆన్‌లైన్ చెల్లింపులకే ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల వినియోగం - మిగతా3లో



## మహా రాజకీయాల్లో కీలక పరిణామం..

- కలిసిపోయిన పవార్ కుటుంబం.. మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పోటీ
- ప్రస్తుతం సీట్ల సర్దుబాటు జరుగుతోంది
- త్వరలో అధికారిక ప్రకటన వస్తుంది

# కారుణ్య నియామకం హక్కు కాదు.. తక్షణ భరోసా



ప్రభుత్వ ఉద్యోగుల మరణానంతరం వారి కుటుంబ సభ్యులకు కల్పించే కారుణ్య నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. కారుణ్య నియామక ప్రాతిపదికన ఒకసారి ఉద్యోగాన్ని అంగీకరించిన తర్వాత, తమకు అర్హత ఉన్నా అంతకంటే ఉన్నత పదవి కావాలని కోరుతూ దరఖాస్తు చేసుకోవడానికి వీల్లేదని కోర్టు స్పష్టం చేసింది.

**కేసు నేపథ్యం**

తమిళనాడు పట్టణ పంచాయతీల్లో స్వీపర్లుగా పనిచేస్తూ మరణించిన ఇద్దరు వేర్వేరు ఉద్యోగుల కుమారులకు (ఎం.జయబల్, ఎస్.వీరమణి) వారి తండ్రుల మరణానంతరం 2007, 2012 సంవత్సరాల్లో స్వీపర్లుగానే ఉద్యోగాలు లభించాయి. వారు ఉద్యోగంలో చేరే సమయంలో ఎలాంటి అభ్యంతరం తెలపకుండా ఆ కొలువుల్లో చేరారు. అయితే, సుమారు 3 నుంచి 9 ఏళ్ల తర్వాత తమకు జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు కావాల్సిన అర్హతలు ఉన్నాయని, అప్పట్లో అవగాహన లేక తక్కువ స్థాయి ఉద్యోగంలో చేరామని పేర్కొంటూ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు వారికి అనుకూలంగా తీర్పునివ్వగా, దానిని సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.

**సుప్రీంకోర్టు తీర్పులోని ముఖ్యాంశాలు**

కారుణ్య నియామకం అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16 (సమానత్వ హక్కు)కు ఒక మినహాయింపు మాత్రమే. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక సంక్షోభంలో ఉన్న కుటుంబానికి తక్షణ భరోసా ఇవ్వడమే దీని ఉద్దేశం. ఇది ఒక హక్కు కాదు లేదా కెరీర్ అభివృద్ధి కోసం ఇచ్చే అవకాశం కాదు. అభ్యర్థికి ఉన్నత పదవికి కావాల్సిన విద్యార్హతలు ఉన్నప్పటికీ ఖాళీలు, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే తదుపరి నియామకం జరుగుతుంది. అర్హత ఉంది కదా అని ఉన్నత పదవిని డిమాండ్ చేసే హక్కు అభ్యర్థికి ఉండదు. ఉద్యోగంలో చేరిన చాలా ఏళ్ల తర్వాత (3-9 ఏళ్లు) కోర్టును ఆశ్రయించడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. 'వేరే ఒకరికి నిబంధనలకు విరుద్ధంగా ఉన్నత పదవి ఇచ్చారు కాబట్టి, మాకూ ఇవ్వాలి' అనే వాదనను కోర్టు తోసిపుచ్చింది. ఒక అధికారి చేసిన తప్పును మరొకరికి వర్తింపజేయమని కోర్టులు ఆదేశించలేవని చెప్పింది. తప్పును పునరావృతం చేయలేమని స్పష్టం చేసింది.

**న్యాయ నిపుణుల విశ్లేషణ**

ఈ తీర్పుపై న్యాయ నిపుణులు స్పందిస్తూ, ఇది ప్రభుత్వ నియామక ప్రక్రియల సమగ్రతను కాపాడుతుందని పేర్కొన్నారు. కారుణ్య నియామకాలు కేవలం మానవతా దృక్పథంతో చేసేవని, వీటిని సీనియారిటీ పెంచుకోవడానికి లేదా ఉన్నత పదవులు అనుభవించడానికి వాడుకోలేమని ఈ తీర్పు ద్వారా స్పష్టమైందని అభిప్రాయపడ్డారు. మద్రాస్ హైకోర్టు ఇచ్చిన పాత తీర్పును కొట్టివేస్తూ, పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో కారుణ్య నియామకం పొందిన వారు భవిష్యత్తులో ఉన్నత పదవుల కోసం ఇలాంటి క్లెయిమ్స్ చేయడానికి అవకాశం లేకుండా పోయింది.

# పాకిస్థాన్‌లో కొత్త టెర్రరిస్ట్ లీడర్



భారత్‌పై ఉగ్రదాడుల పన్నాగాలకు వేదికగా మారిన పాకిస్థాన్... పేర్లు మారుస్తూ, ముఖాలు మార్చుకుంటూ ఉగ్రవాదాన్ని కొనసాగిస్తూనే ఉంది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పరిస్థితులు కొంత మారినట్టు కనిపించినా, వాస్తవం మాత్రం మరోలా ఉంది. ఒకప్పుడు భారత్‌కు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులుగా ఉన్న హఫీజ్ సయీద్, మసూద్ అజార్ వంటి వాళ్లు ఒక్కసారిగా వార్తల నుంచి మాయమయ్యారు. వారంతా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇదే సమయంలో పాకిస్థాన్ మరో కొత్త ఉగ్ర నేతను ముందుకు తెచ్చిందన్న ఆరోపణలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో చర్చకు వస్తున్నాయి. ఆ కొత్త ఉగ్ర నేత పేరు ఖారీ మొహమ్మద్ యాకూబ్ షేక్. లష్కరే తోయిబా నుంచి ఉగ్ర శిక్షణ పొందిన ఇతడు, ఇప్పుడు స్వతంత్రంగా తనకంటూ ఓ కొత్త సంస్థను నిర్మించుకున్నాడు. ఆ సంస్థ పేరు సెంట్రల్ ముస్లిం లీగ్. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఈ సంస్థను పాకిస్థాన్‌లో ఒక రాజకీయ పార్టీగా నమోదు చేశారు. అంతే కాదు, దీనికి పాక్ సైన్యం పరోక్షంగా మద్దతు ఇస్తోందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

**యాకూబ్ షేక్ నేపథ్యం**

1972లో పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్‌లో జన్మించిన ఖారీ యాకూబ్, మొదట మదర్సాలో చదువు పూర్తిచేసి మతప్రచారకుడిగా తన జీవితాన్ని ప్రారంభించాడు. అయితే క్రమంగా తీవ్రవాద భావజాలానికి లోనై ఉగ్రవాద మార్గంలోకి మళ్లాడు. 2012లోనే అమెరికా అతడిని అధికారికంగా ఉగ్రవాదిగా గుర్తించింది. అప్పట్లో అతడు లష్కరే తోయిబా కోసం పనిచేస్తున్నాడన్న ఆరోపణలు వచ్చాయి. అంతేకాదు, జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్‌తోనూ అతడికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పలు ఇంటెలిజెన్స్ నివేదికలు చెబుతున్నాయి. 2017లో దిఫా-ఏ-పాకిస్థాన్ కౌన్సిల్ తరపున ఎన్నికల్లో పోటీ చేసిన యాకూబ్ ఓడిపోయాడు. అయినా రాజకీయాల్ని, ఉగ్రవాదాన్ని కలిపి నడిపే ప్రయత్నాన్ని మాత్రం ఆపలేదు. 2025 ప్రారంభంలో ఆఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన సమయంలో, యాకూబ్ తాలిబాన్ పాలనకు వ్యతిరేకంగా ఫత్వా జారీ చేశాడు. ఇదే అంశం పాక్ సైన్యానికి అతడిని దగ్గర చేసింది. అప్పటి నుంచి యాకూబ్‌కు సైన్యం అండగా నిలుస్తోందన్న ప్రచారం మొదలైంది. ఆపరేషన్ సిందూర్‌లో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 14 మంది మరణించారు. హఫీజ్ సయీద్‌కు చెందిన రహస్య స్థావరాలు కూడా ధ్వంసమయ్యాయి. ఆ తర్వాత వీరిద్దరూ పూర్తిగా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ప్రస్తుతం వారు పాక్ సైన్యం నిఘాలోనే భద్రంగా ఉన్నారని సమాచారం. ఇదే సమయంలో పాకిస్థాన్ దేశంలో తెహ్రీక్-ఇ-తాలిబాన్, బలూచ్ లిబరేషన్ ఆర్మీ వంటి ఉగ్రసంస్థలు సైన్యానికి పెద్ద సవాలుగా మారాయి. వీటిని అణచివేయడంలో పాక్ సైన్యం విఫలమవుతోంది. ఈ పరిస్థితుల్లోనే పాకిస్థాన్ మరోసారి పాత పద్ధతికే వెళ్లిందని విశ్లేషకులు చెబుతున్నారు. పాత ఉగ్రనేతలు అయిన హఫీజ్, మసూద్ ఇక పనికిరారని భావించి, వారి స్థానంలో కొత్త ముఖాన్ని ముందుకు తెచ్చే ప్రయత్నమే ఖారీ యాకూబ్ షేక్ అని అంటున్నారు. ఉగ్రవాదాన్ని రాజకీయాల ముసుగులో దాచిపెట్టి, ప్రపంచాన్ని మభ్యపెట్టే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోందన్న విమర్శలు మరింత బలపడుతున్నాయి.

# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు..



దేశ రాజధాని ఢిల్లీని ప్రమాదకరమైన పొగమంచు కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. అతిసమీపంలో వెళ్తున్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా రోడ్డు, రైలు, వాయు మార్గాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తీవ్ర పొగమంచు నేపథ్యంలో భారత వాతావరణ శాఖ ఢిల్లీకి రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, ఫాగ్ లైట్లను ఉపయోగించాలని సూచించింది. అత్యవసర పరిస్థితి ఉంటేనే బయటకు రావాలని హెచ్చరించింది. పొగమంచు కారణంగా విజిబిలిటీ పడిపోవడంతో ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు రాకపోకలు సాగించే దాదాపు 128 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. అందులో 64 అరైవల్స్ కాగా, 64 డిపార్చర్స్ ఉన్నాయి. మరికొన్నింటిని దారి మళ్లించారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఎయిర్‌పోర్టుకు వచ్చే ముందు విమాన స్టేటస్‌ను చెక్‌చేసుకోవాలని సూచించింది. మరోవైపు విమానాల రద్దు, ప్రయాణ సమయాల్లో మార్పుల గురించి తెలుసుకోవడానికి తమ అధికారిక వెబ్‌సైట్లను తనిఖీ చేయాలని విమానయాన సంస్థలు ప్రయాణికులకు సూచించాయి. మరోవైపు.. పలు రైళ్లు కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. రాజధాని ఎక్స్‌ప్రెస్, వందేభారత్, జన శతాబ్దితో సహా పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇవాళ ఉదయం ఢిల్లీలో గాలి నాణ్యత సూచిక ప్రమాదకరస్థాయిలో నమోదైంది. నగరంలో ఓవరాల్ ఏక్యూఐ లెవెల్స్ 402గా నమోదైనట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తెలిపింది. నగరంలోని 40 ఎయిర్ మానిటరింగ్ కేంద్రాల్లోని 25 కేంద్రాల్లో ఇవాళ ఉదయం 7 గంటలకు గాలి నాణ్యత సూచిక తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. వివేక్ విహార్‌లో అత్య ధికంగా 460గా నమోదైంది. ఆనంద్ విహార్ (459), రోహిణి (445), వజీర్‌పూర్‌లో 444గా ఏక్యూఐ లెవెల్స్ నమోదయ్యాయి.

## సీజేఐ చంద్రచూడ్ అని చెప్పి డిజిటల్ అరెస్ట్.. రూ.3.71 కోట్లు కోల్పోయిన 68 ఏళ్ల మహిళ



ముంబై: ముంబైకి చెందిన 68 ఏళ్ల వృద్ధురాలిని.. సైబర్ నేరగాళ్లు దారుణంగా మోసం చేశారు. బెదిరింపులకు పాల్పడి ఆమె అకౌంట్ నుంచి సుమారు 3.71 కోట్లు కాజేశారు. డిజిటల్ అరెస్టుకు చెందిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ అని చెప్పి సైబర్ నేరగాడు ఆ మహిళను మోసం చేశాడు. సీబీఐ, పోలీసు అధికారులమని ఆమెను నమ్మించారు. అంధేరీ ఈస్ట్‌లో ఆ బాధిత మహిళ 26 ఏళ్లుగా జీవిస్తోంది. ఆగస్టులో ఆమెకు తొలిసారి సైబర్ నేరగాళ్ల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. పోలీసులమని చెప్పి ఆమెతో పరిచయం చేసుకున్నారు. ఆ తర్వాత వాట్సాప్‌లో వేర్వేరు నెంబర్ల నుంచి వీడియో కాల్స్ వచ్చాయి. ఆధార్ కార్డుతో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసినట్లు వీడియో కాల్‌లో ఆ బాధిత మహిళను ఓ వ్యక్తి బెదిరించాడు. ఆ అకౌంట్ ద్వారా సుమారు ఆరు కోట్ల అక్రమ లావాదేవీలు జరిగినట్లు చెప్పాడు. అయితే తనకు బ్యాంక్ అకౌంట్ లేదని ఆమె చెప్పిన తర్వాత.. ఫేక్ పోలీసు ఫిర్యాదు ఫోటోలను ఆమెకు పంపారు. సీబీఐ లోగో ఉన్న డాక్యుమెంట్లను కూడా బాధిత మహిళకు మెసేజ్ చేశారు. ఈ విషయం గురించి ఫ్యామిలీలో ఎవరికీ చెప్పవద్దు అని , ఒకవేళ చెబితే వాళ్లను అరెస్టు చేస్తామని బెదిరించారు. 24 గంటల నిఘాలో ఉన్నట్లు ఆమెను బెదిరించారు. కేసు విచారణ చేపడుతున్నామన్నారు. ఇక ఆ తర్వాత ఓ వ్యక్తి వీడియో కాల్‌లో వచ్చి, తాను జడ్జి చంద్రచూడ్ అని పరిచయం చేసుకున్నాడు. ఆ తర్వాత ఆ మహిళను ప్రశ్నించాడు. బెయిల్ నిరాకరిస్తున్నట్లు ఆమెను బెదిరించాడు. దీంతో తన వద్ద ఉన్న డబ్బును డిపాజిట్ చేయాలని సైబర్ నేరగాళ్లు ఆమెను బెదిరించారు. మ్యూచువల్ ఫండ్స్ తీసి ఆ డబ్బును ఆర్టీజీఎస్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయాలని ఆదేశించారు. పోలీసుల తనపై చర్య తీసుకునే అవకాశం ఉందన్న భయంతో.. ఆమె సుమారు 3.71 కోట్ల డబ్బును బదిలీ చేసింది. మళ్లీ మళ్లీ డబ్బులు అడగడంతో ఆమె తేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది. చాటింగ్ లాగ్, కాల్ డిటేల్స్, ట్రాన్‌జాక్షన్ రికార్డులు, బ్యాంక్ స్టేట్మెంట్లను ఆమె పోలీసులకు సమర్పించింది.

## అరావళి'పై 'సుప్రీం' స్టే: పాత ఉత్తర్వుల నిలిపివేత



**న్యూఢిల్లీ:** అరావళి పర్వత శ్రేణుల నిర్వచనాన్ని పరిమితం చేస్తూ, గతంలో ఇచ్చిన ఉత్తర్వులపై సోమవారం సుప్రీంకోర్టు స్టే విధించింది. సముద్ర మట్టం నుండి కనీసం 100 మీటర్ల ఎత్తులో ఉన్న భూభాగాలను మాత్రమే అరావళి పర్వతాలుగా పరిగణించాలంటూ, ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించేందుకు కోర్టు మొగ్గు చూపింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి, తన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ, కీలక నిర్ణయం తీసుకుంది. గత నవంబర్ 20న సుప్రీంకోర్టు.. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ సూచించిన నిర్వచనాన్ని ఆమోదించింది. దీని ప్రకారం స్థానిక భూతలానికి 100 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలనే అరావళి శ్రేణిగా గుర్తించాలని పేర్కొంది. అయితే ఈ నిర్ణయంపై పర్యావరణ వేత్తలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం ఎత్తును ప్రాతిపదికగా తీసుకుంటే, దాదాపు 90 శాతం అరావళి ప్రాంతం రక్షణ కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వరంగా మారుతుందని వారు పేర్కొన్నారు. ఈ వివాదాస్పద నిర్వచనంపై పలు విమర్శలు వచ్చిన దరిమిలా సుప్రీంకోర్టు ఈ అంశాన్ని తిరిగి విచారించాలని నిర్ణయించింది. థార్ ఎడారి తూర్పు దిశగా విస్తరించకుండా అరావళి పర్వతాలు ఒక రక్షణ కవచం మాదిరిగా ఉపకరిస్తున్నాయని, దేశంలోని అత్యంత పురాతన పర్వత శ్రేణులైన వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని కోర్టు పేర్కొంది. కాగా గతంలో సర్వే ఆఫ్ ఇండియా సహాయంతో మ్యాపింగ్ ప్రక్రియను ప్రారంభించాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. అయితే తాజా స్టే ఆర్డర్ నేపథ్యంలో ఈ ప్రక్రియ నిలిచిపోనుంది. సోమవారం జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం 'ఆరావళి'పై విచారణ జరిపింది.

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఎక్కడున్నా పంపించేస్తాం



బంగ్లాదేశ్ చొరబాటుదారులు అస్సాంలోనే కాకుండా.. దేశంలో ఎక్కడున్నా పంపించేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. అస్సాంలో నిర్వహించిన బహిరంగ ర్యాలీలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ.. పొరుగు దేశం నుంచి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. అటువంటి వారిని కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా భావిస్తోందన్నారు. ఆ ఓటుబ్యాంకును రక్షించుకునేందుకే ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని ఆరోపించారు.
అస్సాంలో కాంగ్రెస్ ఎన్నోఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని అమిత్ షా (ఠాఎఱ జాష్ట్రుష్ట్ర) అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటమే కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపైనా దృష్టి పెట్టారన్నారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో పాగా వేసిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి భాజపాకు మరో అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. గత 11 ఏళ్లలో భాజపా ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందాలు చేసుకుందన్నారు.

## మహా రాజకీయాల్లో కీలక పరిణామం..



మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండేండ్ల క్రితం విడిపోయిన 'పవార్' కుటుంబం స్థానిక ఎన్నికల వేళ కలిసిపోయింది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ శరద్ పవార్ ఒక్కటయ్యారు. త్వరలో జరగబోయే పింప్రి-చించ్‌వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్‌సీపీ (ఎస్పీ)-ఎన్‌సీపీ కలిసి పోటీ చేయనున్నాయి. ఈ విషయాన్ని అజిత్ పవార్ అధికారికంగా ప్రకటించారు. 'పవార్ పరివార్ (కుటుంబం) మళ్లీ కలిసింది' అని ప్రకటించారు. జనవరి 15న జరగబోయే ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం సీట్ల సర్దుబాటు జరుగుతోందని తెలిపారు. త్వరలో అధికారిక ప్రకటన వస్తుందని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టాలని సూచించారు. కాగా, ఇప్పటికే ఠాక్రే సోదరులు కలిసిపోయిన విషయం తెలిసిందే. సుమారు రెండు దశాబ్దాల తర్వాత ఠాక్రే సోదరులు ఏకమయ్యారు. విభేదాలతో విడిపోయిన శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) పార్టీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ ఠాక్రే బుధవారం ఒకే వేదికపై కన్పించారు. వచ్చే నెలలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇద్దరూ కలిసి పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పుడు పవార్ ఫ్యామిలీ కూడా ఒక్కటి కావడంతో మహా రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి.

# దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచడంతో పాటు కేసుల పరిష్కార శాతాన్ని పెంచాలి

**దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న (యూఐడిపిటి) కేసులను త్వరితగతిన పరిష్కరించాలి..**

**నేరాల నియంత్రణకు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలి..**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**





**మంచిర్యాల,డిసెంబర్29(సూర్యరేఖ)**దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచడంతో పాటు కేసుల పరిష్కార శాతాన్ని పెంచాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. నెలవారీ నేర సమీక్ష సమావేశంలో భాగంగా సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ అధ్యక్షతన పెద్దపల్లి,మంచిర్యాల జోన్ల పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీపీ మంచిర్యాల, అడిషనల్ డీసీపీ(అడ్మిన్), ఏసీపీలు సీఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.పోలీస్ స్టేషన్,డివిజన్,జోన్ వారీగా పెండింగ్ కేసుల స్థితిగతులు,నేరస్థుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి,సాక్ష్యాధారాల సేకరణ,చార్జ్ షీట్ల దాఖలుపై పోలీస్ కమిషనర్ సమీక్షించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులు,మహిళలపై నేరాలు,ఆస్తి నేరాలు, పోక్సో,మిస్సింగ్,గంజాయి,రోడ్డు ప్రమాదాల కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించి గతంలో జరిగిన లోపాలు భవిష్యత్తులో కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పాతవి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న (యూఐ పిటి) కేసులను ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి కేసును పారదర్శకంగా,వేగంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించాలని సూచించారు ముఖ్యంగా మహిళలపై నేరాలకు సంబంధించి కేసుల్లో సాక్ష్యాధారాలను బలంగా కోర్టుకు సమర్పించి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎస్సీ,ఎస్టీ పోక్సో కేసుల్లో బాధితులకు పరిహారం త్వరగా అందేలా చూడాలని,మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి వేగంగా స్పందించే చర్యలు తీసుకోవాలని రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో సమన్వయంతో పనిచేసి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, కారణాల పై విశ్లేషణ చేయాలన్నారు. విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలతో సమావేశాలు నిర్వహించి, రోడ్డు సేఫ్టీ వాలంటీర్లను ఏర్పాటు చేయాలని,సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించి, బాధితులకు సకాలంలో సహాయం అందించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల పై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డీసీపీ మంచిర్యాల ఎ.భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,మంచి ర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి కృష్ణ, బెల్లం పల్లి ఏసీపీ రవికుమార్, ఎస్బీ ఏసీపీ నాగేందర్ గౌడ్‌తో పాటు కమిషనరేట్ పరిధిలోని సీఐలు ఇన్‌స్పెక్టర్లు,వివిధ విభాగాల అధికారులు,ఎస్సైలు పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పదోన్నతులు

**మరో ముగ్గురికి ఇవ్వాలంటున్న ఉద్యోగులు**

**హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ యూనివర్శిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ సామ అమృత్ రెడ్డి**






**రాజేంద్రనగర్,డిసెంబరు29(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న వి.శ్రీనివాస్ కు పరిపాలన అధికారిగా పదోన్నతి కల్పిస్తు సిరిసిల్ల లోని బీజేఆర్ వ్యవసాయ కళాశాలకు బదిలీ చేశారు. సిరిసిల్లలో ఏఓగా పనిచేస్తున్న ఎంఎ బేగ్ ను రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో గల అసిస్టెంట్ కంస్ట్రోలర్ (క్లెయిమ్స్)గా బదిలీ చేస్తు పదోన్నతి కల్పించారు.నూతన వ్యవసాయ కళాశాలలకు ఏఓలను నియమించాలని, డిపార్టమెంటల్ ప్రమోషన్ కమిటీని ప్రకటించి అర్హత గల వారికి డిసెంబర్ 31లోగా ప్రమోషన్లు ఇవ్వాలనే శీర్షికతో పత్రికలలో సోమవారం ప్రచురితమైన కథనానికి స్పందించిన వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. రాజేంద్రనగర్ పరిపాలన కార్యాలయంలో అసిస్టెంట్ కంప్రోలర్ (క్లెయిమ్స్) గా పనిచేస్తున్న ఎవి.శివకుమార్ ను అసిస్టెంట్ రిజిస్ట్రార్ (టీచింగ్)గా ప్రమోషన్ కల్పించారు.ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ యూనివర్శిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ సామ అమృత్రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.అదే మాదిరిగా నూతనంగా ఏర్పాటు చేసిన కొడంగల్ నల్గొండ నిజామాబాద్ వ్యవసాయ కళాశాలలకు కూడా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ)లను నియమించాలని కోరారు.

# ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,డిసెంబర్29(సూర్యరేఖ)** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారాల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన దండ నాయకుల విజయలక్ష్మి తన భర్త చనిపోయారని, మరణ ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన భోగే రాజేశ్వరి తన భర్త మరణించినందున సంబంధిత కుటుంబ సభ్యుల ధృవపత్రాన్ని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంధ్యవేణి నడిపి రాజం తాను కొనుగోలు చేసిన భూమి నిషేధిత జాబితాలో ఉందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.మందమర్రి మండల కేంద్రానికి చెందిన ఆడెపు రాయమల్లు తన స్వార్జిత ఆస్తిని తన కుమారులకు పంచి ఇచ్చానని,ప్రస్తుతం తన పోషణ పట్టించుకోవడం లేదని,ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైలార్ దేవ్ పల్లి నూతన ఇన్ స్పెక్టర్ ను సన్మానించిన సోమ శ్రీనివాస్





**రాజేంద్రనగర్,డిసెంబర్29 (సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి నూతన ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణను సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ... మైలార్ దేవ్ పల్లిలో బాగా పనిచేసి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని కోరారు. నూతన ఇన్ స్పెక్టర్ గా సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందని సోమ శ్రీనివాస్ అన్నారు.స్థానికంగా లా అండ్ ఆర్డర్‌కు ఎలాంటి విఘాతం కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైనాయుడు,ఏఎస్సై శ్రీనివాస్ గౌడ్,కిషోర్,జగన్ సురేష్,దుర్గాప్రసాద్,కృష్ణ ,శ్రీనివాస్,జగ్గు తదితరులు పాల్గొన్నారు.

## ఇవాళ నిఘా వ్యవస్థ లేదా..

## ఫోన్ ట్యాపింగ్ నడుస్తలేదా..

**ఫోన్ ట్యాపింగ్‌పై స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముఖ్యమంత్రికి ఇంటెలిజెన్స్ వస్తుందని తెలిపారు. గూఢచారి వ్యవస్థ తొలి ప్రధాని నెహ్రూ నుంచి నేటిదాకా ఉందని గుర్తుచేశారు. శాంతి భద్రతలు, రాష్ట్ర రక్షణ కోసం ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని తెలిపారు.అసెంబ్లీలో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన స్పందించారు. ఇవాళ నిఘా వ్యవస్థ లేదా.. ఫోన్ ట్యాపింగ్ నడుస్తలేదా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేయడం లేదా అని ప్రశ్నించారు. ట్యాపింగ్ నిజమైతే అధికారులు ఎందుకు ప్రెస్‌మీట్ పెట్టడం లేదని అడిగారు. ఇప్పుడు డీజీపీ కూడా అప్పుడు అధికారిగా ఉన్నారని గుర్తుచేశారు. ఆయనకు కూడా నిఘా వ్యవస్థ గురించి అన్ని తెలుసని చెప్పారు. నిఘా వ్యవస్థ ఏవిధంగా పనిచేస్తుందో ముఖ్యమంత్రికి అధికారులు చెప్పరని అన్నారు. వారికి ఉన్న నిబంధనల మేరకు, వారికి సమాచారం ఏవిధంగా వస్తుందో ముఖ్యమంత్రి అడగరని చెప్పారు. ఈ సిట్ వంటి డ్రామాలతో ప్రజల దృష్టిని ఎన్నిరోజులు మరలుస్తారని ప్రశ్నించారు. ఈ అటెన్షన్ డైవర్షన్‌తో ఎన్నిరోజులు కాలం వెల్లదీస్తారని నిలదీశారు. ఇన్నిరోజులు సిట్, విచారణ, కేసుల పేరుతో సాధించిందేంటని ప్రశ్నించారు. కనీసం ఒక్క దాంట్లో అయినా నిజం తెలిసిందా అని అడిగారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న డైవర్షన్లను ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. అందుకే ప్రజలు సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేశారని అన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన రాదని ప్రజలకు తెలిసిపోయిందని తెలిపారు. కాంగ్రెస్ అప్పుల ప్రచారాన్ని కూడా ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. కాగ్ లెక్కల నిజాలు కూడా ప్రజలకు తెలుసని అన్నారు. 24 నెలల్లో చేసిన రెండున్నర లక్షల కోట్ల అప్పుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు.పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీ చర్చ జరపాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎవరు ఏ ప్రాజెక్టులు కట్టినా తాగునీటి అవసరాల పేరుతోనే ప్రాజెక్టులు కట్టడం ప్రారంభిస్తారని తెలిపారు. ఆ తర్వాతనే అన్ని అనుమతులు తీసుకురావడం ఆనవాయితీ అని, కానీ ఈ విషయాన్ని ఎవరూ చెప్పరని వివరించారు. పోలవరం ప్రాజెక్టు గురించి 70 ఏండ్లుగా వింటున్నాం.. కానీ ఇంకా అది పూర్తి కాలేదని అన్నారు. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ హయాంలోనే పూర్తయ్యిందని తెలిపారు. దీనికి కేసీఆర్ నిబద్ధతనే కారణమని స్పష్టం చేశారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ కాకుండా పోయారు

**పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్ అయ్యాయి: కేటీఆర్**

**హైదరాబాద్ :** అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ కాకుండా పోయారని విమర్శించారు. వారు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్ అయ్యాయని స్పష్టం చేశారు.ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రౌండ్‌లో బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 40 శాతం ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు.

## బంగ్లాదేశ్ లో హిందూవులపై దాడులు

## తెలంగాణ న్యాయవాదుల నిరసన

**హైదరాబాద్ :** బంగ్లాదేశ్లో అమాయక హిందువులపై జరుగుతున్న అమానుష దాడులు, చిత్రహింసలు, ప్రాణహానిని నిరసిస్తూ తెలంగాణ హైకోర్టు జాతీయవాద న్యాయవాదులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు,, బంగ్లాదేశ్లో అమాయక హిందువులపై విచక్షణారహితంగా దాడులు చేస్తూ, చిత్రహింసలకు గురిచేసి మానవ ప్రాణాలను హరిస్తున్న మతాంధత్వం మరియు చాందసవాద విధానాలను తీవ్రంగా ఖండిస్తూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బంగ్లాదేశ్లో కొనసాగుతున్న ఈ మానవ హక్కుల ఉల్లంఘనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు న్యాయవాదులు ఐక్యరాజ్య సమితిని డిమాండ్ చేశారు., మతాంధత్వంతో రెచ్చిపోతున్న ఈ హింసాకాండపై ఐక్యరాజ్య సమితి తక్షణమే జోక్యం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

## దానం బంపర్ ఆఫర్

**హైదరాబాద్ :** సంక్రాంతి పండుగ వేళ పతంగుల సందడి మొదలైంది. ఈ తరుణంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రాణాంతకమైన చైనా మాంజా వినియోగాన్ని అరికట్టేందుకు ఆయన ఒక వినూత్నమైన ఆఫర్‌ను ప్రకటించారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు సమాచారం అందిస్తే తన సొంత నిధుల నుండి రూ.5,000 నగదు బహుమతి ఇస్తానని వెల్లడించారు. చైనా మాంజా కారణంగా జరుగుతున్న అనర్థాలపై దానం నాగేందర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. “చైనా మాంజా కేవలం దారం కాదు.. అది ఒక మృత్యుపాశం. దీనివల్ల అమాయక పక్షులు గాలిలో ప్రాణాలు వదులుతున్నాయి. బైక్‌లపై వెళ్లే ప్రయాణికులు మెడకు తట్టుకుని తీవ్ర గాయాలపాలవుతున్నారు. కొన్నిసార్లు ప్రాణాలు కూడా పోతున్నాయి” అని ఆయన అన్నారుఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో ఎవరైనా వ్యాపారులు లాభాపేక్షతో చైనా మాంజాను విక్రయిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే దానం హెచ్చరించారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు, ఫోన్ నంబర్లు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించి మాంజా అమ్ముతున్న షాపులపై పోలీసుల ద్వారా కేసులు నమోదు చేయిస్తామన్నారు.

# వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉంది




**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**మంచిర్యాల,డిసెంబర్29(సూర్యరేఖ)** రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వ్యవసాయశాఖ రాష్ట్ర ముఖ్యకార్యదర్శి సభ్యసాచిగోష్,రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి కె.సురేంద్రమోహన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు వ్యవసాయ సహకార సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, కార్యచరణ ప్రకారం ప్రణాళికాబద్ధంగా రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు.ఇందు కొరకు ప్రభుత్వం యూరియా యాప్ రూపొందించి రైతులకు అందుబాటులో ఉంచిందని,పైలట్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని పెద్దపల్లి నల్గొండ జనగామ, ఆదిలాబాద్,మహబూబ్ నగర్ జిల్లాలను ఎంపిక చేసి మొదటగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఆయా జిల్లాలలో అమలవుతున్న యాప్ నిర్వహణపై జిల్లాల కలెక్టర్ల అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని యాప్ పై రైతుల అభిప్రాయం తెలుసుకోవాలని సూచించారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ,త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు.యూరియా పంపిణీపై ప్రత్యేక అధికారులను నియమించి యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయశాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ...రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని,యూరియా యాప్ ద్వారా ఆన్ లైన్ మాత్రమే కాకుండా ఆఫ్ లైన్ లో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని,ఇందుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. పంపిణీ కేంద్రంలో యూరియా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని,యూరియా కొరకు వచ్చిన రైతు తిరిగి వెళ్ళకుండా నిబంధనల ప్రకారం పంపిణీ చేయాలని తెలిపారు.ప్రతి రోజు రైతులకు పంపిణీ చేసిన వివరాలతో పాటు మిగిలి ఉన్న నిల్వలను పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.యూరియా పంపిణీ కేంద్రాలలో ప్రతిరోజు ఉదయం 6గంటలకు పంపిణీ ప్రక్రియ ప్రారంభించాలని,యూరియా పంపిణీ పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని రైతులకు వ్యవసాయ సాగు కొరకు యూరియా పంపిణీ చేయాలని,టి -పాస్ లో వివరాలు స్పష్టంగా ఉండాలని,ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కలుపుకుని జిల్లాలో 362 దుకాణాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో 3వేల534మెట్రిక్ టన్నుల యూరియా ఉండగా ఇందులో సొసైటీలలో 404 మెట్రిక్ టన్నులు,ప్రైవేట్ డీలర్ల వద్ద 763 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని తెలిపారు.మార్క్ ఫెడ్ బఫర్ 1వేయి 832 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని,ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,మండల వ్యవసాయ అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంతో నమ్మకంతో తనను భారీ మెజార్టీతో గెలిపించిన అంసాన్పల్లి

### గ్రామస్తులకు యువతకు రుణపడి ఉంటా..
### గ్రామ సర్పంచ్ కన్నబోయిన గీతా రమేష్..





**కొల్చారం,డిసెంబర్29(సూర్యరేఖ)** ఎంతో నమ్మకంతో తనను భారీ మెజార్టీతో గెలిపించిన అంసన్ పల్లి గ్రామ ప్రజలకు, యువకులకు పెద్దలకు ఎంతో రుణపడి ఉంటానని అంసన్ పల్లి గ్రామ సర్పంచ్ కన్నబోయిన గీతా రమేష్ అన్నారు.మెదక్ జిల్లా కొల్చారం మండలం అంసాంపల్లి గ్రామంలో సోమవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ చారి ఎంపీడీవో రఫిక్ ఉన్నిసాతో పాటు అన్నిశాఖల సిబ్బందిని గ్రామ సర్పంచ్ శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కన్యబోయిన గీత రమేష్, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ మన్నె రాములు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి సహకారంతో,ప్రభుత్వ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సంగమేశ్వర్,మాజీ ఎంపిటిసి గోల్పల నారాయణ,మాజీ సర్పంచ్ రాములు,పంచాయతీ కార్యదర్శి పోచయ్య,వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

**లిఫ్ట్ గుంతలో పడి మహిళ మృతి..**
**రాజేంద్రనగర్:**
లిఫ్ట్ లో పడి ఓ మహిళ దుర్మరణం చెందింది. ఈ సంఘటన సోమవారం ఉదయం రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి... బండ్లగూడ లో నివాసం ఉండే అల్లుడు క్రిష్ణంరాజు ఇంటికి మామ లింగయ్య, అత్త మెరుగు లక్ష్మి(60) రెండు రోజుల క్రితం వచ్చారు. సోమవారం మెరుగులక్ష్మి, ఆమె భర్త లింగయ్య, మరో మహిళ తో కలసి బట్టలు ఆరేయడానికి పై అంతస్తుకు వెళదామని నాలుగో అంతస్తు లో లిఫ్ట్ ను నొక్కారు. లిఫ్ట్ క్రిందకు రాకముందే గ్రిల్స్ ను తెరిచారు. అది తెరుచుకోవడంతో నాలుగు అంతస్థుల పై నుంచి క్రిందకు పడ్డ మెరుగు లక్ష్మి అక్కడిక్కడే మృతి చెందింది. తన కళ్లముందే భార్య లక్ష్మి క్రింద పడి మరణించడంతో భర్త లింగయ్య బోరున విలపించారు. క్రిష్ణంరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్త చేస్తున్నారు.

## శారీరక దారుఢ్యం,మానసిక ఉల్లాసానికి క్రీడల పోటీలు దోహదం

**బిజెపి రంగారెడ్డి జిల్లా రూలర్ అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్**

**రాజేంద్రనగర్,డిసెంబర్29(సూర్య రేఖ) :** క్రీడలు,పోటీలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందించేందుకు ఎంతగానో దోహదం చేస్తుందని బిజెపి రంగారెడ్డి జిల్లా రూలర్ అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అత్తాపూర్ లో మూడు రోజుల నుండి ఏడవ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీ కార్యక్రమాలను నిర్వహించారు.సోమవారం ఫైనల్ కావడంతో ఫైనల్ లో సాయిల్ సింగ్ రవీందర్ పైల్వాన్ తాలింపు దూల్పేట్ ఘనవిజయం సాధించాడు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రంగారెడ్డి జిల్లా రూలర్ అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్ పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ఈ కార్యక్రమానికి తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు.ప్రతి ఒక్క యువకుడు



మద్యానికి డ్రగ్స్ కు బానిస కాకుండా కుస్తీ పోటీల్లో పాల్గొని దేశంలో ఎప్పుడు ఎలాంటి సమస్య వచ్చినా యువకులు ముందు ఉండి పోరాడాలని,దేశం కోసం,ధర్మం కోసం నించోవాలని యువకులకు పైల్వాన్లకు సూచించారు.


## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు..



**మంచిర్యాల,డిసెంబర్29(సూర్యరేఖ)** మంచిర్యాల పట్టణంలో కాలేజీ రోడ్డులో 12వ డివిజన్ లో సోమవారం రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకురాలు,12వ డివిజన్ ఇంచార్జి అర్కాల హేమలత ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ ...మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు డిఎంఎఫ్టీ నిధుల నుండి12వ డివిజన్ లో రోడ్డు పనులకు 5లక్షలు కేటాయించడం హర్షనీయం అన్నారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తునారన్నారు. తమ ఏరియాలో రోడ్డు వేసినందుకు గాను స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు క్రిష్ణమూర్తి,పుప్పాల శ్రీనివాస్ 42వ.వార్డ్ ఇంచార్జ్ వంగల రమేష్,ఆకెనపల్లి మధు,నారాయణ, అంజనేయులు,లక్ష్మన్,రాజు,కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## లిఫ్ట్ గుంతలో పడి మహిళ మృతి..

**రాజేంద్రనగర్,డిసెంబర్29 (సూర్యరేఖ)**లిఫ్ట్ లో పడి ఓ మహిళ దుర్మరణం చెందింది.ఈ సంఘటన సోమవారం ఉదయం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి...బండ్లగూడలో నివాసం ఉండే అల్లుడు క్రిష్ణంరాజు ఇంటికి మామ లింగయ్య,అత్త మెరుగు లక్ష్మి(60)రెండు రోజుల క్రితం వచ్చారు. సోమవారం మెరుగులక్ష్మి,ఆమె భర్త లింగయ్య



మరో మహిళ తో కలసి బట్టలు ఆరేయడానికి పై అంతస్తుకు వెళదామని నాలుగో అంతస్తులో లిఫ్ట్ ను నొక్కారు.లిఫ్ట్ క్రిందకు రాకముందే గ్రిల్స్ ను తెరిచారు.అది తెరుచుకోవడంతో నాలుగు అంతస్థుల పై నుంచి క్రిందకు పడ్డ మెరుగు లక్ష్మి అక్కడిక్కడే మృతి చెందింది.తన కళ్లముందే భార్య లక్ష్మి క్రింద పడి మరణించడంతో భర్త లింగయ్య బోరున విలపించారు. క్రిష్ణంరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్త చేస్తున్నారు.

## "ప్రజావాణి"లో రాజేంద్రనగర్ లోనే సర్కిల్ కార్యాలయం ఉండాలని ఫిర్యాదుల వెల్లువ..




**రాజేంద్రనగర్,డిసెంబర్29(సూర్యరేఖ)**ప్రజావాణిలో విన్నపాలు వెల్లువెత్తాయి.రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాన్ని రాజేంద్రనగర్ లోనే కొనసాగించాలని కోరుతూ సోమవారం జరిగిన ప్రజావాణిలో పలువురు డిప్యూటీ కమిషనర్ బి. సురేందర్ రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. శివరాంపల్లికి చెందిన పి.జీవన్ దాస్,ప్రేమావతిపేట్ కు చెందిన గోల్కొండ రాజ్ కుమార్,ఎడ్లకాడి సూర్యం,బుద్వేల్ కు చెందిన పెండ్యాల శ్రీధర్,లు వేర్వేరు వినతి పత్రాలు అందజేశారు.ప్రజావాణిలో వచ్చిన అర్జీలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని కమిషనర్ చెప్పారు.

## హరీష్ రావుకు అంత అహంకారం ఎందుకు?
## ప్రశ్నించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ :** ఇరిగేషన్ లో తానే మాస్టర్ అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అనుకుంటున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హరీష్ రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. హరీష్ రావు పై ఉత్తమ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు.. హరీష్ రావుకు అంత అహంకారం ఎందుకు? అని.. ప్రశ్నించారు. ఎవరి హయాంలో ఏం జరిగిందో అన్ని పత్రాలు బయటపెడతామని, పాత జీవో కాపీలను మీడియాకు చూపెడతామని తెలియజేశారు. కృష్ణా జలాల్లో తాము 90టిఎంసిలు డిమాండ్ చేశామని, తాము 45 టిఎంసిలు అడిగామని దుష్ప్రచారం చేశారని విమర్శించారు. అబద్ధాల పునాదుల మీదే బిఆర్ఎస్ బతుకుతోందని, తెలంగాణకు అన్యాయం జరిగేలా తాను ఎందుకు లేఖ రాస్తానని ఉత్తమ్ ప్రశ్నించారు. సిడబ్ల్యూసికి రాసిన లేఖలో ఒక భాగాన్నే చూపిస్తున్నారని, కృష్ణా బేసిన్ పై అసెంబ్లీ ప్రజెంటేషన్ కు తాము సిద్ధమని సవాల్ విసిరారు. మేడిగడ్డ మరమ్మతులపై ఎల్అండ్ టికి నోటీసులిచ్చామని, మేడిగడ్డలో పలు పరీక్షలు, ఇతర తనిఖీలకు ఎల్అండ్ టి ఒప్పుకుందని పేర్కొన్నారు. త్వరలోనే మేడిగడ్డ పనులు మొదలవుతాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# అసెంబ్లీ సమావేశాల్లో చర్చ పెట్టి బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి**

**మంచిర్యాల,డిసెంబర్29(సూర్యరేఖ)** ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చర్చ పెట్టి బీసీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం బీసీల డిమాండ్ లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ...బీసీ ఫెడేషన్ లకు పాలకమండల్లు ఏర్పాటుచేసి నిధులు విడుదల చేయాలని,నామినేటెడ్ పదవులలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎంబిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపు సంచారక కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు,కొత్తగా



ఏర్పాటుచేసిన కార్పొరేషన్లకు ఒక్కొక్క కార్పొరేషన్ కు రెండువేల కోట్ల నిధులు విడుదల,ప్రభుత్వ టెండర్లు రిజర్వేషన్లు అమలు,పారిశ్రామికి రంగాల్లో బీసీలకు50శాతం రిజర్వేషన్లు అమలు అత్యాచార నిరోధక చట్టాన్ని బీసీలకు సైతం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బీసీల డిమాండ్లపై చర్చ పెట్టి ఆడిమాండ్ల పరిష్కారం దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య,శాఖపూరి భీమ్ సేన్,ధర్మాజీ మల్లేష్ ఆరేందుల రాజేశం,కీర్తి బిక్షపతి,అంకం సతీష్,బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మంచర్ల సదానందం,కొట్టి నటేశ్వర్, రామగిరి రాజన్నచారి తదితరులు పాల్గొన్నారు.

# ఫిలదేల్ఫియా చర్చిలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ





**మాజీ సర్పంచ్, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్**

**మెదక్,డిసెంబర్ 29(సూర్యరేఖ)** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో 8వ వార్డు పోతరాజుపల్లి పెంతే కోస్ట్ ఫీలదేలిపియా పార్థనా మందిరంలో లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాజీ సర్పంచ్,డీలర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం పార్థనా మందిరంలో సోమవారం ఉదయం ఫాస్టర్ ఫాదర్ బెన్నీ శ్రీలతల ఆధ్వర్యంలో నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పోతరాజుపల్లి పెంతేకొస్తూ ఫిలదేల్ఫియా చర్చిలో మాజీ సర్పంచ్,లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గురించి ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాస్టర్ బెన్నీ మాట్లాడుతూ...సంఘ్ సేవకులు బుడ్డ భాగ్యరాజ్ ఆయురారోగ్యాలతో ఆర్థికంగా దిన దినాభివృద్ధి చెంది మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, దీవిస్తూ కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ తోపాటు లయన్ డాక్టర్ అప్సర్ భాయ్,లయన్ కుమ్మరి రమేష్ తిరుపతి ప్రముఖ రాజకీయ నాయకులు,మాజీ సర్పంచ్ లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ డివిజన్ రాజేంద్రనగర్ లో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెహమ్మద్ రఫీక్





**ఉప్పల్,డిసెంబర్29(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ పరిధిలోని రాజేంద్రనగర్ లో సోమవారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ స్థానిక నాయక నాయకులతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు కష్టసుఖాల్లో తన ఇంటి బిడ్డగా అందుబాటులో ఉంటానని మహమ్మద్ రఫీక్ పేర్కొన్నారు.ప్రజల నుండి అపూర్వమైన ఆదరణ లభించింది.ప్రజలు,తమ కష్టసుఖాలను మాతో పంచుకున్నారు.వీధి దీపాలు,మంచినీటి సమస్య,డ్రైనేజీ రోడ్ వేయాలని,పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు మార్చాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ. సమస్యలన్నిటిని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటర్ వర్క్స్ డీజీమ్ రజినీకాంత్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి ఏడిఈ రవీందర్ అధికారులతో ఫోన్ ద్వారా చర్చించి ఈ సమస్యలన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిగా అధికారులు తమ సిబ్బందిని పంపించి సమస్య పరిష్కారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కాలనీవాసులు పెద్దలు రుద్రాల నరసింహ రాకేష్ శంకర్ గౌడ్,మహమ్మద్ నయీమ్, రడపాక వెంకటేష్ ప్రవీణ్ సాయిముదిరాజ్ మమ్మద్ జిలాని మహేష్ ముదిరాజ్ శీను పోకల,మహేష్ ప్రేమ్ అన్వార్ జానీ,వెంకీ,వెంకటేష్,పూస సత్తయ్య, బెస్త భాస్కర్,మొగిలి,లగుసాని శ్రీనివాస్ గౌడ్, రమేష్, బాచుపాక బిక్షపతి,పబ్బు గణేష్,చోటు బాయ్ సూర్య,ఐకాన్ మధు,సాయి,మమ్మద్ జాంగిర్, తోట శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## మేరు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్29(సూర్యరేఖ)** ఉప్పల్,చిలుకానగర్ డివిజన్ మేరు సంఘం అధ్యక్షులు వెన్ను రమేష్ మేరు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలండర్- 2026ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డినిమేరు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...చిలుకానగర్ మేరు సంఘం అభివృద్ధి కోసం తనవంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్న క్యాలండర్ ను రూపొందించిన వెన్ను రమేష్ ను పరమేశ్వర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అకిటి ఆగం రెడ్డి,నెలవెల్లి మహేందర్ ముదిరాజ్,మేరు సంఘం ఉప్పల్ జోన్ -7అధ్యక్షులు కొత్తపల్లి రమేష్, ఉపాధ్యక్షులు ఓడపల్లి ఉపేందర్,సంఘం ప్రతినిధులు నందగిరి రాజు,డి.భాస్కర్,ఆడప నర్సింగ్,డి.వెంకటేష్,వి.రవి,ఓదెల లక్ష్మణ్, యం.కృష్ణ,పి.నారాయణ ఆర్.అశోక్,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచును సన్మానించిన బీదర్ ఎమ్మెల్యే

**అనిల్ పాటిల్ సర్పంచ్ గౌడ్గం జన్వాడ**



**నాగల్ గిద్ద,డిసెంబర్29(సూర్యరేఖ)**గౌడ్గం జన్వాడ సర్పంచ్ అనిల్ పటేల్ ని బీదర్ ఎమ్మెల్యే శైలేంద్ర కుమార్ బిందాలి సన్మానించారు. మండల పరిధిలోని గౌడ్గం జన్వాడ సర్పంచ్,గా రెండోసారి విజయం సాధించిన శోభఅనిల్ పటేల్ ని సోమవారం కర్ణాటక రాష్ట్రం బీదర్లో బీదర్ దక్షిణ ఎమ్మెల్యే శైలేంద్ర కుమార్ బెందాలి పూలు శాలువాతో సర్పంచును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గురు. కొడ్డే తదితరులు ఉన్నారు

## శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ





**ఉప్పల్,డిసెంబర్29(సూర్యరేఖ)** శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంఘం బీరప్పగడ్డ, ఉప్పల్ సంఘం క్యాలెండర్ ను ప్రఖ్యాత గేయ రచయిత, తెలుగు సాహిత్యకారుడు సుద్దాల అశోక్ తేజ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి శ్రీఅభయ మల్టీ స్పెషాలిటీ ట్రస్ట్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ వల్లందాసు మహేష్,డాక్టర్ ప్రజ్వల అడ్డగట్ల గౌరవ సలహాదారులు,కార్యవర్గ సభ్యులు,కుల బంధువులందరు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ...రాబోయే నూతన సంవత్సరంలో మనకంటూ ఒక లక్ష్యాన్ని నిర్మించుకొని ఆలక్ష్యాన్ని సాధించుకునే దిశగా సాగుతూ అడుగులు వేయాలని సూచించడం జరిగింది.శ్రీఅభయ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ వల్లందాస్ మహేష్ మాట్లాడుతూ...మన ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తగినంత న్యూట్రిషన్ ఫుడ్ తీసుకుని మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీభక్త మార్కండేయ బీరప్పగడ్డ పద్మశాలి సంఘం కమిటీ ప్రతినిధులుకుల బాంధవులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమరవాణాపై ఉక్కుపాదం

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**




**మెదక్,డిసెంబర్ 29(సూర్యరేఖ)** అక్రమ ఇసుక,అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్ పంచాయతీరాజ్ ఆర్అండ్ బి ఇంజనీరింగ్ పోలీస్ ఫారెస్ట్ తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...అధికారులు తప్పనిసరిగా ఇసుక కొనుగోలు నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు.ప్రభుత్వ నిర్మాణాల కోసం అవసరమైన ఇసుకను సాండ్ బజార్లో నిలవ చేస్తాం అన్నారు.ఇప్పటికే నర్సాపురంలో సాండ్ బజార్ ప్రారంభించడం జరిగిందని,మెదక్ లో తొందరలో ప్రారంభించుకోబోతున్నామని ఎక్కడ కూడా ఇసుక అక్రమరవాణాకు తావు లేకుండా యంత్రాలు ఉపయోగించి సాండ్ ను రవాణా చేసిన ఎడల కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైతే ఇసుక అవసరం ఉంటుందో టీజీఎండిసి ద్వారా ద్వారానే కొనుగోలు చేయాలన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఒక ఫార్మాట్ అందించడం జరిగిందని, ఇసుక అవసరాలను అందులో పొందుపరిచి అందజేయాలన్నారు.ఇలా చేయడం ద్వారా సాండ్ బజార్లో వారికి అవసరం అవసరానికి తగ్గట్టుగా ఇసుక అందుబాటులో ఉంచుతామన్నారు, ఇల్లీగల్ మైనింగ్ ఎక్కడ జరగకూడదాని,మైనింగ్ జరుగుతున్నట్లు ఇన్ఫర్మేషన్ ఉంటే తెలపండి చట్టాలకు అనుగుణంగా తక్షణం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇల్లీగల్ సాండ్ మైనింగ్ ల ఏరియాలలో సీసీటీవీల కెమెరాల ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేపడుతున్నట్లు వివరించారు . వాటిని ఆధారాలుగా చేసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు.ఫారెస్ట్ ల్యాండ్ నుంచి ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం ఉందన్నారు.ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తనిఖీలు నిర్వహించి అటువంటి వారికి చట్టపరమైన చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సాండ్ బజార్ ఆన్లైన్ ద్వారా అందుబాటులో ఉందని తప్పనిసరిగా అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవాల న్నారు.ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం జరిగిందని,ఆ ప్రాంతాలలో గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్ఓ భుజంగరావు,ఆర్డిఓ రమాదేవి,నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాసరావు,ఈడి మైన్స్ సంజయ్ కుమార్,డిఎస్పి ప్రసన్నకుమార్,ఆర్ ఐ లక్ష్మీ నారాయణ మున్సిపల్ కమిషనర్లు,రెవెన్యూ పోలీస్,పోలీస్,అధికారులు పాల్గొన్నారు.

## అశాస్త్రీయంగా ఉప్పల్ డివిజన్ ఏర్పాటు-పునః పరిశీలించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన

**బీఆర్ఎస్ నేతలు**



**ఉప్పల్,డిసెంబర్29(సూర్యరేఖ)** అశాస్త్రీయంగా ఉప్పల్ డివిజన్ పునర్విభజన చేశారని మరోసారి అధికారులు పరిశీలించి సరిచేయాలని కోరుతూ ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ సందరరేగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...పరిపాలన సౌలభ్యం కోసం అన్ని డివిజన్లను చిన్నవిగా మార్చారని,ఉప్పల్ డివిజన్ను మాత్రం ఇంకా పెద్ద డివిజన్గా ఎందుకు మార్చారని ప్రశ్నించారు.మిగతా డివిజన్లలో దాదాపు 30-40 వేల ఓట్లే ఉన్నాయని,ఉప్పల్ డివిజన్లో దాదాపు 70- 80వేల ఓట్లు ఉంటే ఎలా ఉంటాయని అధికారులు పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంత మంది ఓటర్లకు ఒకే కార్పొరేటర్ ఎలా సేవలు అందిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. అశాస్త్రీయంగా జరిగిన ఉప్పల్ డివిజన్ ఏర్పాటును మరో సారి పరిశీలించి,సరిచేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ





**ఉప్పల్,డిసెంబర్29(సూర్యరేఖ)** శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంఘం బీరప్పగడ్డ, ఉప్పల్ సంఘం క్యాలెండర్ ను ప్రఖ్యాత గేయ రచయిత, తెలుగు సాహిత్యకారుడు సుద్దాల అశోక్ తేజ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి శ్రీఅభయ మల్టీ స్పెషాలిటీ ట్రస్ట్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ వల్లందాసు మహేష్,డాక్టర్ ప్రజ్వల అడ్డగట్ల గౌరవ సలహాదారులు కార్యవర్గ సభ్యులు,కుల బంధువులందరు అధిక సంక్యలో హాజరై విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భం గా సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ.. రాబోయే నూతన సంవత్సరంలో మనకంటూ ఒక లక్ష్యాన్ని నిర్మించుకొని ఆలక్ష్యాన్ని సాధించుకునే దిశగా సాగుతూ అడుగులు వేయాలని సూచించడం జరిగింది.శ్రీఅభయ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ వల్లందాస్ మహేష్ మాట్లాడుతూ...మన ఆరోగ్యా న్ని దృష్టిలో ఉంచుకొని తగినంత న్యూట్రిషన్ ఫుడ్ తీసుకుని మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీభక్త మార్కండేయ బీరప్పగడ్డ పద్మశాలి సంఘం కమిటీ ప్రతినిధులుకుల బాంధవులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన బీజేవైఎం నేత తెలంగాణ సంపత్



**ఉప్పల్,డిసెంబర్29(సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ బస్తీ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయునున్నట్లు బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ పేర్కొన్నారు. సోమవారం ఆదర్శనగర్ కాలనీలో ఎన్ఎస్.స్కూల్ దగ్గర డ్రైనేజీ విపరీతంగా పొంగుతుండడంతో ఆదర్శ నగర్ కాలనీ వాసులు తెలంగాణ సంపత్ దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడే ఉండి సమస్యను పరిష్కరించారు.ఈ సందరరేగా కాలనీవాసులు తెలంగాణ సంపత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందరరేగా తెలంగాణ సంపత్ మాట్లాడుతూ...ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధి త అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి అయినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ కాలనీవాసులు పెద్దలు పాల్గొన్నారు.

## వంట సామాగ్రిని ఇప్పించిన 7వ వార్డ్ మెంబర్ మమతా శ్రీనివాస్



**కొల్చారం,డిసెంబర్29(సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని తుక్కాపూర్ లో ఏడవ వార్డు సభ్యురాలుగా గెలిచిన ఆయిలి మమతా శ్రీనివాస్ వార్డు పరిధిలోని కుటుంబ సభ్యుల సామూహిక అవసరాల కోసం రూ.25 వేల టెంట్ హౌస్ సామాగ్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు ఉపసర్పంచ్ ఆరే రవీందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఆయిలి మల్లేశం, గ్రామస్తులు టేక్మాల్ మల్లప్ప,సిద్దప్ప,బ్యాగరి గోపాల్, ఎలుక చంద్రం శేఖర్ శేఖయ్య దానయ్య,మహిళలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ



**కామారెడ్డి,డిసెంబర్29(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో 33,34 వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందరరేగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ...కామారెడ్డి పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు.విద్యానగర్ పరిధిలోని వార్డ్ నెంబర్ 33,34లలో జన్మభూమి రోడ్డుకు రూ.10లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకల సమస్యలు తొలగి,వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు.అదేవిధంగా 46వ వార్డు చోటా కసాబ్ గల్లీలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కూడా మహమ్మద్ అలీ షబ్బీర్ శంకుస్థాపన చేశారు.ఈ ప్రాంతం ఎన్నాళ్లుగానో మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు పడుతోందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో ఎక్కడా వెనక్కు తగ్గేది లేదు.పట్టణం అయినా గ్రామం అయినా సమానంగా అభివృద్ధి జరగాలన్నదే మా లక్ష్యం.. ప్రజల అవసరాలే ప్రభుత్వానికి మార్గదర్శకం"అని అన్నారు.గత ప్రభుత్వాలు పట్టించుకోని ప్రాంతాలను గుర్తించి నిధులు మంజూరు చేసి అభివ ృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు.కామారెడ్డి పట్టణాన్ని సుందరంగా,సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలపై అసత్య ఆరోపణలు మానుకోవాలి..



**బెల్లంపల్లి,డిసెంబర్29(సూర్యరేఖ)**సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల రద్దుపై తెలుగుదేశం పార్టీపై అసత్య ఆరోపణలు చేయడం తగదని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టిఎన్టియుసి తీవ్రంగా ఖండించింది.డిపెండెంట్ ఉద్యోగాల రద్దుకు సంబంధించి రెండు వేల ఇరవై ఒకటిలో సింగరేణి యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నది.సిపిఐ అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయూసీనేనని గుర్తు చేసింది.రెండు వేల ఇరవై రెండులో ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్మెంట్లపై అదే యూనియన్ నాయకులు సంతకాలు చేశారని పేర్కొంది.తెలుగుదేశం పార్టీ హయాంలో సింగరేణిని నష్టాల నుంచి రక్షించి,పరుగు పందెం ద్వారా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి లాభాల్లో వాటా ఇచ్చిందని తెలిపారు. కార్మికుల నిజమైన సమస్యలైన నాలుగు లేబర్ కోడ్ల రద్దు,కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు,సొంత ఇళ్ల పథకం,నూతన బొగ్గు గనులు,పెండింగ్ సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.సింగరేణి పరిరక్షణపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.మణిరామ్ సింగ్, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ఉపాధ్యక్షులు గద్దల నారాయణ, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొల్లు మల్లయ్య,జిల్లా అధ్యక్షులు ఎం.కొమురయ్య, మాదాసి గోపాల్,సిహెచ్ రమేష్ పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్ గా సోమవారం ఎం.రామచంద్రరావు



**ఖమ్మం, డిసెంబర్29 (సూర్యరేఖ)** ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్గా సోమవారం ఎం.రామచంద్రరావు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించినరు. వారికి మున్సిపల్ సిబ్బంది,కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బాలకృష్ణ నగర్ లో బస్తీబాట-ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టిన ఆకారపు అరుణ్ పటేల్





**విజయవంతంగా ముగిసిన ఓటర్ల నమోదు శిబిరం బస్తీ బాట**

**ఉప్పల్,డిసెంబర్29(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం బాలకృష్ణ నగర్ లో నిర్వహించిన ఓటర్ల నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పేర్కొన్నారు.కొత్తగా ఓటు హక్కు కోరుతున్న వారు అడ్రస్ మార్పులు చేయించుకోవాలనుకునే భారీ సంఖ్యలో తరలివచ్చారని తెలిపారు. అనంతరం బాలకృష్ణ కాలనీలో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ పర్యటనలో ప్రజలు నన్ను వారి ఇంటి బిడ్డలా,తమ సొంత తమ్ముడిలా ఆదరించిన తీరు నా మనసును హత్తుకుందని అన్నారు.ప్రతి గడపలోనూ ప్రజలు చూపిన ఆత్మీయత,ఇచ్చిన భరోసా మరువలేనిదని, అపారమైన నమ్మకానికి, ప్రేమాభిమానాలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. సమస్యల పరిష్కారానికి,బస్తీ అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానని బాలకృష్ణ నగర్ వాసులకు హామీ ఇచ్చారు.ఈ బాలకృష్ణ నగర్ బస్తీ మహిళలు, కాలనీ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి







**భారీ సెట్టింగులతో సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయాలు..**

**మందమర్రి,డిసెంబర్29(సూర్యరేఖ)** అత్యంత వైభవోపేతమైన ఉత్సవం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందరరేగా ఉత్తర ద్వారా దర్శనానికి శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహావిషువు గరుడ వాహనుడై మూడు కోట్ల మంది (ముక్కోటి)దేవతలతో కలిసి భూలోకానికి దిగివచ్చి మంగళవారం భక్తులకు స్వామివారు దర్శనం ఇవ్వనున్నారు.ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లను సింగరేణి అధికారులు,ఆలయ వర్గాలు సన్నాహాలు పూర్తి చేశారు. స్వామివారి ప్రత్యేక వేదికను అందంగా అలంకరించేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా రంగురంగుల పూలను తీసుకురాగ ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు పూలను దండలుగా మార్చే పనిలో నిమగ్నమయ్యారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం,పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం రంగు రంగుల విద్యుత్ కాంతులతో భవ్యంగా అలంక ృతమైంది.వైకుంఠాన్ని తలపించే విధంగా ఆధ్యాత్మిక కాంతులతో వెలిగిపోతోంది. వైకుంఠ ఏకాదశి సందరరేగా స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం అత్యంత విశేషమైనదిగా భావించబడుతున్న నేపథ్యంలో భక్తులు కనులారా ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించేలా ఆలయ కమిటీ సభ్యులు భారీ సెట్టింగులతో ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ సందరరేగా ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి అనంత చార్యులు గోవర్ధనగిరి నరసింహ చార్యులు మాట్లాడుతూ. ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఎవరైతే ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించి ఉత్తరముఖాన్ని చేసినటువంటి వైకుంఠనాథ స్వామిని కాని రంగనాథ స్వామిని కాని శ్రీవెంకటేశ్వర స్వామిని వారిని కాని దర్శిస్తారో వారికి ఆ ముక్కోటి దేవతలను దర్శించినటువంటి పుణ్యఫలితం లభిస్తుందని అన్నారు.సమస్త పాపాలూ తొలగి భగవంతుడి అనుగ్రహం కలుగుతుందని అన్నారు. గత 50సంవత్సరాలుగా పట్టణంలోని వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న ఉత్తర ద్వారా దర్శనానికి మండలంలోని పరిసర ప్రాంతాల భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని,తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి క ృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు కోరారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సింగరేణి ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ ఆదేశాల మేరకు సింగరేణి సివిల్,వర్క్ షాప్ అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేపడుతున్నారు.వేలాది మంది భక్తులు తరలి రానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కలగకుండా పట్టణ సిఐ శశిధర్ రెడ్డి,ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

# చిన్న వయస్సులోనే రాజకీయంలోకి తొలి అడుగు







**మండలం గ్రామాల అభివృద్దే సంక్షేమే అతని ధ్యేయం..**

**కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గ్రామ యువ సర్పంచ్ లౌద్య రామచందర్ నాయక్**

**నిజాంపేట,డిసెంబర29 (సూర్యరేఖ)** మండల పరిధిలోని కాసింపూర్ తాండా గ్రామానికి చెందిన లౌద్య రామచందర్ నాయక్ చిన్న వయస్సులోనే (ఎంఎస్ఎస్ఓ)లో కార్యకర్తగా రాజకీయ అరగ్రేటం చేసి మైనంపల్లి హనుమంతరావు ఆశీస్సులు ఆయనను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి రావాలని ప్రజలకు సేవలందించాలని లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు.ఇదే సంకల్పంతో పార్టీలో చురుకైన కార్యకర్తగా గుర్తింపు పొంది నిజాంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల అండదండలతో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా ఎన్నుకోబడి పార్టీ బలోపేతానికి యువతను కలుపుకొని అహర్నిశలు క ృషి చేయడం జరిగింది.అలాగే మెదక్ డైనమిక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు హనుమంతరావు,ల సహకారంతో వారి అండదండలతో స్థానిక గ్రామ సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిపై గెలుపొంది కాంగ్రెస్ పార్టీ సత్తాచాటరు.ఇదే సూర్తీతో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులు అందరూ కలిసి మండల సర్పంచుల పోరం అధ్యక్షునిగా సహకరించినట్లయితే నిజాంపేట మండలాన్ని స్థానిక మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,ఆశీర్వాదలతో మండలాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు సాయ శక్తుల కృషి చేస్తానని ఆయన పార్టీ పెద్దలతో పాటు నూతన సర్పంచ్ లకు తెలిపారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్29 (సూర్యరేఖ)**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో 2026-27విద్యా సంవత్సరానికి ఆయా గురుకులాల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి ప్రవేశపరీక్ష రాసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ నాగమణిమాల తెలిపారు.ప్రవేశ పరీక్షకు సంబంధించిన కర పత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎస్సీ,ఎస్టీ,బీసీ, జనరల్ గురుకులాల్లో 5వ తరగతితో పాటు ఆరు నుంచి తొమ్మిదవ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లకు ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.అర్హులైన విద్యార్థిని,విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసేందుకు 2026 జనవరి21లోగా ఆన్లై న్లో సంబంధిత వెబ్సైట్లో విద్యార్థుల ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలు,ఆధార్ కార్డు,బోనఫైడ్,ఫోటో,విద్యార్థి సంతకంతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఆయా తరగతుల్లోప్రవే శాలు పొందేందుకు ఫిబ్రవరి 22న ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## మహిళా రక్షణ మన కర్తవ్యం..

**శ్రీను అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)**



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్29(సూర్యరేఖ)**మహిళాభివృద్ధిశిశు సంక్షేమశాఖ-జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ చట్టం గురించి జిల్లా అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)శ్రీను మాట్లాడుతూ...పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ,నిషేధం,పరిష్కార చట్టం,2013 గురించి వివరించారు.మహిళలరక్షణ,మహిళాభివృద్ధి,మహిళా సాధికారత కోసం అందరం కృషి చేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ రషీద్,మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోర్డినేటర్ నర్సింహులు,జెండర్ స్పెషలిస్టులు అనిత, నరసింహ,లీగల్ కౌన్సిలర్ రమాదేవి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 19 ఫిర్యాదులు.



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్29 (సూర్యరేఖ)**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి19ఫిర్యాదు లు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమసమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పిం చారు.కాగా,ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు ఎ.ఓ.తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు..

**ఇన్చార్జి కలెక్టర్ ప్రతీక్ జైన్**



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్29 (సూర్యరేఖ)** రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా యూరియా సరఫరా పూర్తిస్థాయిలో కొనసాగుతుందని తెలిపారు.ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న అన్ని యూరియా పంపిణీ కేంద్రాలలో ప్రైవేట్ డీలర్స్ దగ్గర అవసరమైనంత స్టాకు అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాకు యూరియా అవసరం 2394 ఎంటి కాగా ఇప్పటికే 3000 ఎంటీ రైతులకు సరఫరా చేసినట్లు,ఇంకా వివిధ పంపిణీ కేంద్రాలలో 1009 ఎంటి మార్క్ ఫీడ్ లో 2885 ఎంటీ యూరియా అందుబాటులో ఉందని పేర్కొన్నారు.రైతులకు సౌకర్యవంతంగా క్రమబద్ధంగా యూరియా పంపిణీ జరిగేలా ప్రతి ప్రభుత్వ ప్రైవేటు డీలర్ యూరియా పంపిణీ కేంద్రం ముందు తప్పని సరిగా షామియానా ఏర్పాటు చేయాలని,అధికారులను ఆదేశించారు. అలాగే రైతులకు స్ప ష్టంగా కనిపించే విధంగా పంపిణీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓకే కౌంటర్ వద్ద రద్దీ ఏర్పడకుండా ప్రతి కేంద్రంలో అవసరానికి అనుగుణంగా బహుళకౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.విక్రయ కేంద్రాలకు యూరియా సరఫరా తగినంతగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎక్కడ అంతరాయం లేకుండా స్టాక్ అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రైతుల రద్దీని ద ృష్టిలో ఉంచుకొని ఉదయం 6 గంటల నుంచి యూరియా విక్రయాలు ప్రారంభించాలన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని,అవసరమైన యూరియా పూర్తిగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు.యూరియా పంపిణీలో ఇలాంటి అవకతవ కలుజరగకుండ పర్యవేక్షణ మరింత కట్టుదిట్టంగా చేపడతానని తెలిపారు.

# రైతులు పండించిన కందులు ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్29 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన భారతీయ కిసాన్ సంగ్ కార్యాలయంలో ఉట్కూర్, నారాయణపేట దామరిగిద్ద ధన్వాడ,మక్తల్ రైతుల ఆధ్వర్యంలో కందులపై వెంటనే ప్రభుత్వం కొనుగోలుచేయాలని గతవారంలో కలెక్టర్ కు జిల్లా కమిటీ ద్వారా ఫిర్యాదు చేసిన ఇంత వరకు కొనుగోలు ప్రారంభించని సందర్భంగా మంగళవారం నుండి ప్రతి రోజు కందులు కొనుగోలుచేయాలని ప్రభుత్వానికి విన్నవించాలని ఇట్టి విషయాన్ని నిరసనద్వారాప్రభుత్వానికి రైతుల మనోభావాలు తెలపాలని ఈ ప్రాంతంలో గతంలో డిసెంబర్ నెల మొదటి వారంలోనే కొనుగోలు ప్రారంభిస్తుంది. ఈ సంవత్సరం కోతలైన ఇంతవరకు నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులకు అపారంగ నష్టంజరు గుతున్నది. వ్యవసాయ మార్కెట్లో కందులు ప్రైవేటుగా 6000 నుండి 7000 వరకు కందులు కొనుగోలు చేస్తున్నారు. రైతుకు ప్రతి క్వింటాలకి రెండు వేలరూపాయలు నష్టం జరుగుతున్నది. పంట పండించిన తర్వాత ఇన్నిరోజులు నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ అధికారులు ముందు చూపులేక ప్రభుత్వంలో చలనం లేక మార్క్ ఫెడ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈప్రాంత రైతులు అపారంగా నష్టపోతున్నారు. తెలంగాణలో మొట్టమొదట కందులు పంట అయ్యి కోతల కోస్తున్న సందర్భంగా నారాయణపేట కందులు తెలంగాణ మార్కెట్ లోనే మొట్ట మొదట పంటగా పండించే ఈ ప్రాంతం మెట్ట ప్రాంతం కాబట్టి ఎక్కువ పత్తి కందులకు ప్రాధాన్యత ఇస్తారు కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల కొనుగోలు ప్రారంభించని కారణంగా రైతులకు అపారంగా నష్టం చేకూరుతున్నది. ఆరుగాలం కన్న తిప్పలు బడి,ఆరు నెలలు పండించిన పంట ఈ రోజు కేంద్ర ప్రభుత్వము ప్రధానమంత్రి నరేంద్రమోడీ పంటలకు అధికంగ ధరకల్పించడం జరిగింది. కానీ ఈ ప్రాంతరైతుల కు అది సద్వినియోగం లేకపోతున్నది. గతవారంలో జిల్లా కలెక్టర్ కి వ్యవసాయ మార్కెట్ నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ వ్యవసాయ కార్యదర్శికి పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మకి ఇట్టి విషయాన్ని దృష్టిలో తీసుకురావడం జరిగినది కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులకు నష్టం శాపంగా మారుతుంది. ఈరోజు భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా కమిటీలో ఇట్టి విషయాన్ని చర్చించి ప్రతిరోజు కొనుగోలు ప్రారంభించే వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించే వరకు విడిచి పెట్టే ప్రసక్తే లేదు. సమావేశము నందు భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు శాసమొల బాలప్ప,జిల్లా సహా కార్యదర్శి మైపాల్ రెడ్డి,ఓబులాపురం కోశాధికారి పటేల్ రంగారెడ్డి, మండల అధ్యక్షులు గణప్ప, శ్రీనివాస్,జాజపూర్ లక్ష్మీకాంత్ శాసనపల్లి కూర రాములు,షేర్నపల్లి ఉట్కూరు మండల అధ్యక్షుడు ప్రవీణ్ గ్రామ అధ్యక్షుడు నర్సప్ప,తదితరులు పాల్గొనడం జరిగినది.

## సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తుల వల్ల యాసంగి పంటకు సాగు నీరు అందించాం..

ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు



**కొల్చారం,డిసెంబర్29(సూర్యరేఖ)** సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తుల సందరరేగా చిన్న ఘనాపూర్ ఆయకట్టు(వనదుర్గ ప్రాజెక్ట్) ఆయకట్టుకు సంబంధించిరబీ పంటకు సాగునీరు అందించలేమని ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు సింగూరు పాజెక్టు యొక్క మరమ్మత్తుల దృశ్య ఘనపూర్ ఆనకట్టు (వనదుర్గ ప్రాజెక్టు)రబీ 2025-26 ఆయకట్టుకు సంభందించి సాగునీరు విడుదల చేయబడదని ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడుపాయల వనదుర్గ ప్రాజెక్టు పరిదిలో గల కొల్చారం,మెదక్, హవేలీ ఘనపూర్ మరియు పాపన్నపేట్ మండలాలలోని ఆయకట్టు పరిధిలో గల రైతులు గమనించి సహకరించ గలరని మనవి చేశారు. మరింత సమాచారం కొరకు ఆయా మండలాల్లోని ఇరిగేషన్, వ్యవ సాయశాఖ అధికారులను సంప్రదించగలరని ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

# రజాక్ పల్లిలో తొలి నూతన పాలకవర్గ సమావేశం



**నిజాంపేట,డిసెంబర29(సూర్యరేఖ)**మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కనకరాజు ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులచే సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి నీటి సమస్య మహిళా భవనం ఏర్పాటు గ్రామంలో సీసీ కెమెరాలు పునరుద్ధరణ, విద్యుత్ దీపాల ఏర్పాటుకు సిసి రోడ్లపై ఉన్నటువంటి మట్టిని తొలగించి గ్రామ పరిశుభ్రత పరిచేందుకు చూడాలని వివిధ పనుల పరిష్కారం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,ఉప సర్పంచ్ రమేష్,వార్డు సభ్యులు కనకవ్వ నవీన్ కుమార్ సంధ్య చంద్రకళ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ జేఎస్ పిఎస్ ప్రభుత్వ హెూమియోపథిక్ మెడికల్ కళాశాల పీజీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే





**ఉప్పల్,డిసెంబర్29(సూర్యరేఖ)** రామంతపూర్ జేఎస్పిఎస్ ప్రభుత్వ హెూమియోపతి మెడికల్ కళాశాలలో సోమవారం పీ.జీ విద్యార్థుల ప్రెషర్స్ డే(ఇంట్రడక్షన్)నిర్వహించారు. కార్యక్రమానికి మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ బి.నాగేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు నూతన 2025-2026,28వ బ్యాచ్ పీజీ విద్యార్థులకు ఆయన స్వాగతం పలుకుతూ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఆయన పీజీ విద్యార్థులు ఎలా మెలగాలి తగిన సూచనలు సలహాలు సూచించారు. అలోపతి హెూమియోపతి వైద్య విధానాలను పీజీ విద్యార్థులకు వివరించారు. స్పెషాలిటీ వైద్యం అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. సిన్సియర్గా విద్యను అభ్యర్థించి వైద్య రంగానికి సరికొత్త ఒరవడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.లింగరాజు, వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,కృష మూర్తి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దాసరి పార్థసారథి పీ.జి.విద్యార్థులు (పీ.జి.28వ బ్యాచ్), తల్లిదండ్రులు సంరక్షకులు,ఫ్యాకల్టీలు పాల్గొన్నారు

## చెప్రాడ ఆశ్రమానికి పాదయాత్రగా వెళుతున్న భక్తులకు అల్పాహారం పంపిణీ..



మందమర్రి,డిసెంబర్29(సూర్యరేఖ)మహారాష్ట్రలోని చెప్రాడలో గల కార్తీక్ మహారాజ్ ఆశ్రమానికి మంచిర్యాల నుండి పాదయాత్రగా వెళుతున్న భక్తులకు పాత బస్టాండ్ ప్రాంతంలో గల ప్రముఖ వ్యాపారి చంద్రకాంత్ సెల్ వరల్డ్ యజమాని ఉప్పలంచి చంద్రకాంత్ కుటుంబ సభ్యులు వారికి అల్పాహారం పంపిణీ చేశారు. మంచిర్యాలలో ప్రారంభమైన భక్తుల పాదయాత్ర సోమవారం మందమర్రి పట్టణానికి చేరుకోగా వారికి అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ.. ధర్మ జాగరణ భక్తులు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని,వీరు చేపట్టిన పాదయాత్ర ఆధ్యాత్మిక ఉత్సాహంతో జయప్రదం కావాలని ఆకాంక్షిస్తు వారికి విజయకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ,గాజుల ప్రతాప్, వెంకన్న,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ మోహన్ నాయక్



**నిజాంపేట,డిసెంబర29(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల, షాకత్ పల్లి గ్రామలలో సోమవారం కాంగ్రెస్ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలను ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...డాక్టర్ మోహన్ నాయక్,ఉచిత మెగా వైద్య శిబిరాలే కాకుండా నిరుపేద కుటుంబాల వారికి ఆర్థిక సహాయం అందిస్తూ వధువు వివాహాలకు పుస్తెమట్టెలను అందిస్తూ అండగా నిలుస్తున్న డాక్టర్ మోహన్ నాయక్ కు ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగినపల్లి మంజుల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టులు..




**నిజాంపేట,డిసెంబర29(సూర్యరేఖ)** మండలంలో మాజీ సర్పంచులను పోలీసులు సోమవారం ముందు అరెస్టులు చేసి స్టేషన్కు తరలించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటాయించిన నిధులు మంజూరు కాకపోవడంతో అప్పులు చేసి గ్రామాలలో పనులు కొనసాగించామని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. పాత బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. పోలీసులు అక్రమ అరెస్ట్ లు చేయడం దారుణమని, మొండి బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## నిజాంపేట గడిం చెరువులో చేపపిల్లల పంపిణీ..




**నిజాంపేట,డిసెంబర29(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని గడిం చెరువులో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో 36 వేల చేప పిల్లలను పంపిణీ చేయడంతో మత్స్యశాఖ ఏడి మల్లేశం గ్రామపంచాయతీ పాలకవర్గం,గంగపుత్ర ఆధ్వర్యంలో చేప పిల్లలను చెరువులో విడుదల చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం100 శాతం సబ్సిడీ ద్వారా గడెం చెరువులో 36వేల చేప పిల్లలను విడుదల చేశామని దీనిలో 14400 కట్ల,18 వేల రవ్వ,3600 మీర్గే రకాలను అందించారని గంగపుత్రుల అభ్యున్నతికి సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన పాలకవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సిబ్బంది ఫిషర్ మెన్ మల్లేశం,జయరాములు,గ్రామ సర్పంచ్ చలమేటి నరేందర్,ఉప సర్పంచ్ గేరిగంటి బాబు,వార్డు సభ్యులు నగేష్ నాయిని, లక్ష్మణ్, టంకరి ప్రశాంత్,గంగపుత్రులుశేఖర్,మంగలి పల్లి సత్తయ్య, నర్సింలు శివకుమార్,సత్యనారాయణ,లక్ష్మణ్, పంజా బాబు సుధాకర్ ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ కమిషనర్ కే.వెంకటలక్ష్మికి శుభాకాంక్షల వెల్లువ..



**నాంపల్లి,హైదరాబాద్, డిసెంబర్29(సూర్యరేఖ)** హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అడ్మినిస్ట్రేషన్ గా పదవీ భాధ్యతలు చేపట్టిన శ్రీమతి కే.వెంకటలక్ష్మిని హైదరాబాద్ నగర పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు మరియు సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ సెక్రటరీ నల్ల శంకర్ రెడ్డి,ఆయనతో పాటు సంఘం సభ్యులు అసిఫ్ ఖాన్,నవీన్ కుమార్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# బీజేపీ పోరాటానికి తలొగ్గిన ఐలా అధికారులు..!!

**నాచారం ఎక్స్ రోడ్ శివాలయం పరిధిలో గుడి గోడ తొలగింపు**
**బీజేపీ నాయకులు స్థానికులు నిరసన**





**ఉప్పల్,డిసెంబర్29(సూర్యరేఖ)**నాచారం చౌరస్తాలోని శివాలయం పరిధిలో ఉన్న కాంపౌండ్ వాల్‌ను రోడ్డు వెడల్పు పేరుతో ముందస్తు సమాచారం లేకుండా జేసీబీ ద్వారా తొలగించడం తీవ్రంగా భారతీయ జనతా పార్టీ ఆక్షేపణ తెలిపింది.ఈ విషయం తెలుసుకున్న వెంటనే బీజేపీ నాయకులు,కార్యకర్తలు సంఘటనా స్థలానికి చేరుకుని అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.“రోడ్డు వెడల్పు చేయాలంటే ఆలయ గోడలే లక్ష్యంగా మారాలా?”అంటూ సంబంధిత ఐల కమిషనర్‌ను బీజేపీ నాయకులు ప్రశ్నించారు. తొలగించిన గుడి గోడను తక్షణమే పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ...చౌరస్తాలో రోడ్ బ్లాక్ చేశారు.నిరసన కారణంగా నాచారం ఎక్స్ రోడ్ పరిసరాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బీజేపీ నాయకులు,ఐల అధికారులతో చర్చలు జరిపారు.తొలగించిన ఆలయ గోడను వెంటనే పునర్నిర్మించేందుకు చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ రవినాయక్,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,మల్క ప్రకాష్,బేక్కరి రవీందర్ రెడ్డి,కాటిపెల్లి రవీందర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్,రాజిరెడ్డి,చిల్లా అశోక్,ఆనంద్ కుమార్ గుప్తా,అనుముల మహేష్ కుమార్,రవీంద్రసాగర్, గౌనె శ్రీకాంత్,ఉదయ్ కిరణ్ రెడ్డి,మనజుల వాణి,స్థానిక నాయకులు పొన్నాల రాజు,భాస్కర్ పాల్గొన్నారు.అలాగే పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు,మహిళలు హాజరై నిరసనకు మద్దతు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ సోదరుని కలిసిన గౌడ కులస్తులు..



**నిజాంపేట,డిసెంబర29(సూర్యరేఖ)** మండల కేంద్రానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,సోదరుడు కూన హరిగౌడ్, సోమవారం విచ్చేయడం జరిగింది.గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీడి.చిన్న అంజయ్యగౌడ్,తో పాటు జీడి నవీన్ గౌడ్,జీడి నరేష్ గౌడ్,జీడి చంద్రకాంత్ గౌడ్,లు ఆయనను మర్యాదపూర్వ కంగా కలిశారు.గౌడ కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యత్వానికి నల్లుల సంగీత పోటీ



**బెల్లంపల్లి,డిసెంబర్29 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యత్వ ఎన్నికల్లో బెల్లంపల్లి బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది నల్లుల సంగీత పోటీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులు మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు స్నేహితులు సోదర సోదరీమణులకు ఆమె హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు. బెల్లంపల్లి బార్ అసోసియేషన్ నుంచి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యురాలిగా పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు.తనకు అందరి ఆశీస్సులు అందించి, అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.నల్లుల సంగీత విద్యార్హతలు బీకామర్స్,ఎల్ ఎల్ బీ,ఎల్ ఎల్ ఎం,బీఎల్ ఐఎస్ సీగా ఉన్నాయి.ఆమె 2016నుండి 2024 వరకు లేడీ రిప్రెజెంటేటివ్‌గా, 025లో లైబ్రేరియన్‌గా సేవలందించినట్లు తెలిపారు.ప్రస్తుతం 2025 నుండి సెంట్రల్ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా,బెల్లంపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదిగా కొనసాగుతున్నారు.తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యత్వానికి పోటీ చేస్తున్న నల్లుల సంగీతను ఆదరించి మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు.ఈ నంబర్ల 8309951392,8978697279 లో సూచించారు.

## నూతన సంవత్సరంలో కురువల సంక్షేమానికి కృషి..

**మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్**





**రాజేంద్రనగర్,డిసెంబర్29(సూర్య రేఖ) :** నూతన సంవత్సరంలో కురువల సంక్షేమానికి చొరవతో పని చేయడం జరుగుతుందని హైదరాబాద్,పాలమూరు కురువ సంఘం జంటరాల అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చింతల్ బస్తీ శివాలయంలో పూజలు చేసి ఊరేగింపుగా పన్నాలాల్ బన్సీలాల్ ఫంక్షన్ హాల్ లో కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ మేరకు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి బ్రహ్మాండంగా నిర్వహించారు.కుల సంఘాల నాయకులు,కుల పెద్దలు ఆత్మీయులు శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.వివిధ సంఘాల నుంచి వచ్చిన కుల పెద్దలు,నాయకులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.క్యాలెండర్ యాడ్ ఇచ్చిన ఆత్మీయులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.హైదరాబాద్ పాలమూరు కురువ సంఘం వ్యవస్థాపకులు కొల్లంపల్లి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకరుల రవికుమార్ జట్రం శీనన్న రామచంద్ర అశోక్,వివిధ సంఘాల పెద్దలు నాంపల్లి కొల్లంపల్లి నరసింహ మంచిర్యాల వెంకటేష్ ఎల్లారెడ్డిగూడెం సత్యనారాయణ చెన్నకేశవులు ఎల్లమ్మబండ అశోక్,మణికొండ నరసింహ చంద్రగిరినగర అశోక్,చింతల్ వెంకటేష్ ఎర్రగడ్డ శివరాజ్,బెల్లంపల్లి వెంకటేష్ బి కుమారస్వామి అప్ప,శీను కుమార్, మహేందర్ అనిల్,జంట నగరం నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన కురువ కురుమ సంఘం పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు దుర్గం తిరుపతికి డాక్టరేట్



**బెల్లంపల్లి,డిసెంబర్29(సూర్యరేఖ)**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటనీ సీనియర్ అధ్యాపకుడు దుర్గం తిరుపతి డాక్టరేట్ (పీహెచ్‌డీ) పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.మణిపూర్ రాష్ట్రంలోని ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో ఆయన పరిశోధన పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.డాక్టర్ శోభిత్ కుమార్ శ్రీవాత్సవ్ గైడ్షిప్‌లో ఇండియన్ కాంటాక్ట్స్ నుంచి యాంటీ వైరల్ లక్షణాలు కలిగిన ఔషధ మొక్కల పరిశోధన”అనే అంశంపై దుర్గం తిరుపతి పరిశోధన చేశారు.సోమవారం యూనివర్సిటీలో నిర్వహించిన ఓపెన్ వైవాలో ఆయన పరిశోధన అంశాలు ఎగ్జామినర్లను సంతృప్తిపరచడంతో పీహెచ్‌డీ డాక్టరేట్ మంజూరు చేశారు. మారుమూల గ్రామం నుంచి పరిశోధకుడిగా ఎదుగుదలకొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం చిట్యాల గ్రామానికి చెందిన దుర్గం తిరుపతి 2008లో తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి బోటనీ విభాగంలో పీజీ పూర్తి చేశారు.అనంతరం ఒప్పంద అధ్యాపకుడిగా వివిధ కళాశాలల్లో సేవలందించారు. ప్రస్తుతం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు.దుర్గం తిరుపతి డాక్టరేట్ సాధించడంపై ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## మన్ కీ బాత్ లో మనం గుర్తించని,చర్చించని అంశాలను బయటికి తీసి ప్రజలకు వివరించారు

**డిజ్వార్ సింగ్.**



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్29(సూర్యరేఖ)** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆల్ ఇండియా రేడియో ద్వారా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే మన్ కీ బాత్ కార్యక్రమాన్నీ బీజేపీ గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు డిజ్వార్ సింగ్ నివాసంలో ఏర్పాటు సమావేశంలో గోల్కొండ జిల్లా ఇంచార్జ్ శ్రీధర్ తో పాటు నేతలు భారీగా హాజరై విక్షించారు.ఈ సందర్భంగా గోల్కొండ జిల్లా ఇంచార్జ్ శ్రీధర్,గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు డిజ్వార్ సింగ్ లు మాట్లాడుతూ...ఆదివారం నిర్వహించిన129వ ఎపిసోడ్ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారాలో ప్రధాని నరేంద్రమోదీ మన దేశ చరిత్ర,సంస్కృతి,సంప్రదా యాలు,భాషకు సంబంధించి దాచేస్తే దాగని సత్యాలను,నేటి తరం మరిచిపోయిన అనేక విష యాలు వెలుగులోకి తెచ్చి భారత జాతి గొప్పతనాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.మనం స్థానికంగా గుర్తించని,చర్చించని అంశాలను సైతం బయటికి తీసి ప్రపంచానికి పరిచయంచేసే ప్రయ త్నం చేస్తున్నారని గుర్తు చేసారు.జమ్మూ కాశ్మీరు మణిపూర్ ఆంధ్రప్రదేశ్ గొప్పతనం మరియు అక్కడ ఉన్న వృత్తుల గొప్పతనాన్ని తెలిపారని,మన్ కీబాత్ కార్యక్రమం ద్వారా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు,అరుణాచల్ ప్రదేశ్ నుండి కచ్ వరకు మా దేశం,మా ప్రధాని,మాదేశ గొప్పతనం అనే భావన ప్రజల్లో వచ్చిందన్నారు. తద్వారా దేశభక్తి పెరగడమే కాకుండా మన సంస్కృతులు,పద్ధతులు పరస్పరం గౌరవించుకొనే స్ఫూర్తిగా ఆదర్శ వంతంగా ఉండాలి అనే భావన కలి పించగలిగారనీ అన్నారు.ఈ మనకి బాత్ విక్షించిన వారిలో కరుణా కుమారి,సురేందర్ సింగ్,కిషసింగ్,నితీష్ సింగ్,నాగరాజ్,రాజ్ కుమార్ అర్జున్ సింగ్, అభిమన్యు సింగ్,అర్జున్ సింగ్,కువర్జీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సిద్ధమైన రంగులతో,మన చేనేత నైపుణ్యం..

**అంబటి శ్రీనివాస్.**



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్29(సూర్యరేఖ)** తెలంగాణ చేనేత వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే దిశగా,పర్యావరణ హితమైన వస్త్రధారణను ప్రోత్సహిస్తూ రూపొందించిన ఈ సింగిడి తెలంగాణ నేల స్వభావానికి అద్దం పట్టేలా పూర్తిగా ప్రకృతి సిద్ధమైన రంగులతో,మన సంప్రదాయ చేనేత నైపుణ్యంతో ఈ బ్రాండ్ రూపుదిద్దుకోవడం విశేషం అని తెలంగాణ పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ...‘సింగిడి కలెక్టివ్ పేరుకు తగ్గట్టే,రసాయనాలకు దూరంగా,కేవలం ఆకులు,వేళ్లు,పూల నుండి సేకరించిన సహజ రంగులను మాత్రమే ఇందులో వినియోగించడం ఈ బ్రాండ్ ప్రత్యేకత అని,ప్లాస్టిక్ రహిత,సేంద్రీయ పత్తితో రూపొందించిన ఈ వస్త్రాలు పర్యావరణ స్పృహ కలిగిన నేటి తరాన్ని ఆకట్టుకునేలా ఉన్నాయన్నారు. తెలంగాణ ఎప్పుడూ కొత్తదనానికి వేదికగా నిలిచేలా ఇక్కత్ నుండి గొల్లభామ చీరల వరకు మన నేతన్నల నైపుణ్యం అదుతేం అని,ఈ వారసత్వాన్ని నేటి యువత అభిరుచులకు తగ్గట్టుగా మార్చుతూ పర్యావరణానికి హాని లేని రీతిలో ‘సింగిడి కలెక్టివ్’ముందడుగు వేయడం హర్షణీయం మని,మన మూలాలను గౌరవించేలా వస్త్రధారణ ఉండాలన్నారు.అంతరించిపోతున్న సహజ రంగుల అద్దకం విధానాలపై లోతైన పరిశోధన చేసి ఈ వస్త్రాలను రూపొందించారని అంబటి శ్రీనివాస్ కొనియాడారు.

## జోనల్,సర్కిల్ కార్యాలయాలను ఒకే చోట ఉంచాలి

**అంబేద్కర్ సంఘం అధ్యక్షులు,సర్కిల్ మహనీయుల జయంతుల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్**



**రాజేంద్రనగర్,డిసెంబర్29(సూర్యరేఖ)**ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని జోనల్ కార్యాలయాన్ని,సర్కిల్ కార్యాలయాన్ని ఇక్కడే ఉంచాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు,సర్కిల్ మహనీయుల జయంతుల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్ అన్నారు.ఈ మేరకు సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో సర్కిల్ ఆఫీస్,జోనల్ ఆఫీసులను ఇక్కడే నిర్వహించాలని,వేరే ప్రాంతానికి తరలించొద్దని కోరారు.ఈ మేరకు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జీవన్ దాస్ మాట్లాడుతూ...గతంలో సర్కిల్ ఇక్కడే ఉండేదని,ప్రజలు ఇదే కార్యాలయానికి అలవాటు పడ్డారని,సర్కిల్ కార్యాలయాన్ని మార్చడంతో ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని వివరించారు.ఈ మేరకు అధికారులు ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని సర్కిల్ జోనల్ కార్యాలయాలను ఒకే చోట ఉండాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం,మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు ఆర్థిక స్వావలాంబన సాధించాలి







**ఏరియా సేవ అధ్యక్షురాలు ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ**

**మందమర్రి,డిసెంబర్29(సూర్యరేఖ)**సింగరేణి సేవా సమితి ద్వారా వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు ఆర్థిక స్వావలాంబన సాధించాలని ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.శ్రీవాణి రాధాకృషా ఆకాంక్షించారు. స్థానిక సిఈఆర్ క్లబ్ లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన శిక్షణ తరగతుల ప్రారంభోత్సవం,సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా సేవ అధ్యక్షురాలు ఎన్.శ్రీవాణి రాధాకృషా హాజరై నూతన వృత్తి శిక్షణా తరగతులను ప్రారంభించారు ఈ సందర్భంగా 2023-24,2024-25 గత ఆర్థిక సంవత్సరాలలో సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన టైలరింగ్ ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్,మగ్గం వర్క్,కంప్యూటర్ (డిసిఎ) వంటి వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న 607మంది మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షురాలు మాట్లాడుతూ...సింగరేణి యాజమాన్యం కార్మికుల పిల్లలకు,పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సేవాసమితి ఆధ్వర్యంలో అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,శిక్షణ తర్వాత స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించి,మీ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని అన్నారు. స్వయం ఉపాధి అవకాశాలు కల్పనలో సింగరేణి యజమాన్యం,సేవా సమితి ముందుంటుందని స్పష్టం చేశారు. నూతనంగా మరిన్ని ఉపాధి అవకాశాల కోర్సులను ప్రారంభించి నిరుద్యోగ యువతీ యువకులకు అండగా ఉంటుందన్నారు. యువతీ యువకులు సేవా కార్యక్రమాలను శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిని పొంది సమాజంలో ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్ సింగరేణి సేవాసమితి కోఆర్డినేటర్ నెల్సన్,వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31వరకు ఓటీఎస్.. సద్వినియోగం చేసుకోండి

**ఆస్తిపన్నుపై 90శాతం వడ్డీ మాఫీ..**

**బకాయిదారులు ఓటీఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి..**

**ఆస్తి పన్ను చెల్లించకపోతే ఆస్తులు సీజ్ చేస్తాం..డీసీ బి.సురేందర్ రెడ్డి**








**రాజేంద్రనగర్,డిసెంబర్29(సూర్యరేఖ)**ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి సూచించారు సోమవారం రాజేంద్రనగర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పన్ను బకాయిలపై వడ్డీని 90శాతం మాఫీ చేస్తూ పురపాలకశాఖ వన్ టైం స్కీమ్ (ఓటీఎస్) ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల యజమానులు ఓటీఎస్‌కు అర్హులని,ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి31వ తేదీ వరకు ఓటీఎస్ గడువు ఉందని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారికి ఊరటనిస్తూ 'వన్ టైమ్ సెటిల్మెంట్' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. పన్ను చెల్లింపుదారుడు తన అసలు పన్ను మొత్తాన్ని చెల్లిస్తూ,దానిపై ఉన్న వడ్డీలో కేవలం 10 శాతాన్ని మాత్రమే చెల్లిస్తే సరిపోతుందన్నారు. పన్ను బకాయిలు ఉన్న యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆస్తి పన్ను వసూలులో వేగం పెంచాలి..రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో 2025-26వ సంవత్సరానికి గాను రూ.283కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉంది. అందులో డిసెంబర్ 28 వరకు రూ.43 కోట్లు మాత్రమే వసూలు చేసారు. ఆస్తిపన్ను వసుళ్లలో వేగం పెంచాలని డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి సోమవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ విభాగం అధికారుల సమావేశంలో టీఐ,బీసీలకు సూచించారు. ఈ సంవత్సరం 100కు100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి గ్రేటర్ హైదరాబాదులోనే రాజేంద్రనగర్ మొదటి స్థానంలో నిలబెట్టాలని తెలిపారు. ఆస్తి పన్ను బకాయిలు పెద్ద మొత్తంలో ఉన్న సుందర్ స్టీల్ రూ.2 కోట్ల 73లక్షలు ఫాల్కన్ రబ్బర్ రూ.54 లక్షలు,ఎం క్యూబ్ మాల్ కు సంబంధించిన మూడు ఆస్తులకు రూ.1.5 కోట్లను వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. యజమానులు స్పందించకపోతే ఆసంస్థలను సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# వీధి కుక్కల దాడి..చిన్నారికి తీవ్ర గాయాలు..

**బాలిక మొహంపై18 కుట్లు..**

**ఊపిరి పీల్చుకున్న కుటుంబ సభ్యులు..**

**అధికారులు,ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు..**





**రాజేంద్రనగర్,డిసెంబర్29(సూర్యరేఖ)** వీధి కుక్కలు చేసిన దాడిలో మూడేండ్ల బాలిక తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ వాసుదేవ రెడ్డి నగర్ లో గురువారం సాయంత్రం జరిగింది. వాసుదేవ రెడ్డి నగర్ లో నివాసం ఉండే ఆటో డ్రైవర్ కూతురు నిత్యశ్రీ (3)అనే బాలికపై వీధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటున్న నిత్యశ్రీ మొహంపై దాడి చేశాయి. దీంతో నిత్యశ్రీ మొహానికి తీవ్ర గాయాలయ్యాయి. దాడిని గుర్తించిన స్థానికులు కుక్కను అక్కడి నుంచి వెళ్లగొట్టి బాలికను స్థానికంగా ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. బాలిక మొహంపై18 కుట్లు పడ్డాయి. బాలిక తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. అత్తాపూర్ లో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్న అధికారులు,ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలను నియంత్రించాలని కోరుతున్నారు. వాసుదేవ రెడ్డి నగర్ లో సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అధికారులు కుక్కలను పట్టుకున్నారు."

## పోలీసు కమిషనరేట్లను సక్రమంగా విభజించాలి..

**రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతుల కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం**



**రాజేంద్రనగర్,డిసెంబర్29 (సూర్యరేఖ)** పోలీసు కమిషనరేట్ల పరిధిలో విభజన సక్రమంగా జరగడం లేదని రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతుల కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను గాలికి వదిలేసి ఈ విభజన చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.. ప్రస్తుతం శంషాబాద్ రాజేంద్రనగర్ ప్రాంతాలు గ్రామీణ వాతావరణంలో ఉంటాయని అలాంటి వాతావరణం ఉన్న ప్రాంతాన్ని ఉన్న పళంగా హైదరాబాద్ కమిషనరేట్ లో కలిపితే పట్టణ యాక్ట్స్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. ఏదైనా సమస్యపైన కంప్లైంట్ ఇవ్వాల్సి వస్తే సామాన్య ప్రజలు జూబ్లీహిల్స్ లో గల కమిషనర్ కార్యాలయానికి పోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ శంషాబాద్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉంది,కావున ప్రభుత్వం ఈ నిరయంపైన పునరాలోచించాలని వీలు అయితే రాజేంద్రనగర్ మహేశ్వరం షాద్ నగర్ నియోజకవర్గంలను కలుపుతూ కొత్త కమిషనరేట్ ను శంషాబాద్ పేరుతో ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నట్లు తెలిపారు. ఈ ప్రకటనపై వీలైతే ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం కూడా ఇస్తామని వెల్లడించారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం..



**కామారెడ్డి,డిసెంబర్29(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి కళ్యాణ మండప నిర్మాణానికి దేవునిపల్లి పద్మశాలి సంఘం ప్రతినిధులు లక్ష రూపాయల విరాళమందించారు. ఈ మేరకు సోమవారం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు విరాళాన్ని అందించారు. వీడీసీ ఆధ్వర్యంలో పేద,బడుగు,బలహీన వర్గాల శుభకార్యాల నిమిత్తం నిర్మిస్తున్న నూతన కళ్యాణ మండప భవన నిర్మాణానికి దాతలు విరాళాలు అందిస్తున్నట్లు వీడీసీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు క్యాతం రామ్ చందర్,ప్రధాన కార్యదర్శి శ్రీగాధ అశోక్ మాట్లాడుతూ...కళ్యాణ మండప నిర్మాణంలో తాము సైతం భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాభివృద్ధి కమిటీ చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు గూడెల్లి గంగారాం,ప్రధాన కార్యదర్శి ద్యావరి నవీన్, ఉపాధ్యక్షులు డా.వంగ రాహుల్,నిట్టు లింగారావ్,నీలం రాజలింగం మోత్కూరి నరేష్, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ నిట్టు వెంకట్రావ్,మాజీ కౌన్సిలర్ పోలీస్ కృష్ణాజిరావు గ్రామ పెద్దలు నీలం పెద్ద రాజులు, ఉరుదొండ రవి,భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులుకాసర్ల స్వామి,నీలం సుధాకర్,మార్కంటి స్వామి,గూడెల్లి రమణ పద్మశాలి సంఘం ప్రతినిధులు మరియు వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా బైక్ ర్యాలీ.



**కామారెడ్డి,డిసెంబర్29(సూర్యరేఖ)**జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టు అంజన్న సన్నిధికి వస్తున్న శుభసందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ నాయకులు గుండా సంతోష్,శ్రీనివాస్,గణేష్,తేజ,గంగారెడ్డి,మనోజ్, ఆవుల వెంకటేశ్వర్లు శివ షాదుల్లా,కిరణ్,నజీర్,లు తెలిపారు. నిజామాబాద్ కోలా హనుమాన్ టెంపుల్ నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని వారు కోరారు.

# దామరగిద్దలో మక్తల్ రైతుల సమావేశం



**దామరగిద్ద,డిసెంబర్29(సూర్య రేఖ) :** నారాయణపేట జిల్లా భారతీయ కిసాన్ సంగ్ కార్యాలయంలో ఉట్కూర్ నారాయణపేట దామరిగిద్ద ధన్వాడ మక్తల్ రైతులు సమావేశమై కందులను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ డిమాండ్ చేశారు.ఈ మేరకు గత వారంలో కలెక్టర్కు జిల్లా కమిటీ ద్వారా ఫిర్యాదు చేసిన ఇంతవరకు కొనుగోలు ప్రారంభించని సందర్భంగా మంగళవారం నుంచి ప్రతిరోజు కందులు కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి విన్నవించాలని,ఈ విషయాన్ని నిరసన ద్వారా ప్రభుత్వానికి రైతుల మనోభావాలు తెలపాలని,ఈ ప్రాంతంలో గతంలో డిసెంబర్ నెల మొదటి వారంలోనే కొనుగోలు ప్రారంభిస్తుందన్నారు.ఈ సంవత్సరం కోతలైన ఇంతవరకు నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులకు అపారంగా నష్టం జరుగుతుందన్నారు.వ్యవసాయ మార్కెట్లో కందులు ప్రైవేటుగా రూ.6 వేల నుండి రూ.7 వేల వరకు కందులు కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతుకు ప్రతి క్వింటాలకు రూ.రెండు వేల రూపాయలు నష్టం జరుగుతుందన్నారు.పంట పండించిన తర్వాత ఇన్ని రోజులు నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ అధికారులు ముందుచూపు లేక ప్రభుత్వంలో చలనం లేక మార్క్ ఫెడ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంత రైతులు అపారంగా నష్టపోతున్నారన్నారు. తెలంగాణలో మొట్టమొదట కందులు పంట అయ్యి కోతల కోస్తున్న సందర్భంగా నారాయణపేట కందులు తెలంగాణ మార్కెట్ లోనే మొట్టమొదట పంటగా పంటగా పండించే ప్రాంతమన్నారు.ఈ ప్రాంతం మెట్ట ప్రాంతం కాబట్టి ఎక్కువ పత్తి కందులకు ప్రాధాన్యత ఇస్తారు కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల కొనుగోలు ప్రారంభించని కారణంగా రైతులకు అపారంగా నష్టం చేకూరుతుందన్నారు.ఆరుగాలం కన్న తిప్పలు బడి ఆరు నెలలు పండించిన పంట కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పంటలకు అధికంగా ధర కూడా కల్పించడం జరిగింది కానీ ఈ ప్రాంత రైతులకు అది సద్వినియోగం లేకపోతుందన్నారు. ఎప్పుడో రెండు నెలలు మూడు నెలల తర్వాత కేంద్రం ప్రారంభిస్తే రైతులు అపారంగా నష్టం కలిగే అవకాశం ఉన్నందున నారాయణపేట భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కమిటీఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తుందన్నారు.గత వారంలో జిల్లా కలెక్టర్ గారికి వ్యవసాయ మార్కెట్ నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వ్యవసాయ కార్యదర్శికి పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మకు ఈ విషయాన్ని దృష్టిలో తీసుకురావడం జరిగినది కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులకు నష్టం శాపంగా మారుతుందన్నారు. భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా కమిటీలో ఈ విషయాన్ని చర్చించి ప్రతిరోజు కొనుగోలు ప్రారంభించే వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించే వరకు విడిచి పెట్టే ప్రసక్తే లేదన్నారు.కావున రైతులందరూ ప్రభుత్వం దృష్టికి వచ్చేవరకు ఆందోళనకు సహకరించగలరని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు శాసమల బాలప్ప జిల్లా సహా కార్యదర్శి మైపాల్ రెడ్డి ఓబులాపురం కోశాధికారి పటేల్ రంగారెడ్డి మండల అధ్యక్షులు గణప్ప,శ్రీనివాస్,జాజపూర్ లక్ష్మీకాంత్,శాసనపల్లి కూర రాములు,షేర్నపల్లి ఉట్కూరు మండల అధ్యక్షుడు ప్రవీణ్,గ్రామ అధ్యక్షుడు నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు బ్రాంచ్ నూతన కమిటీ ఎన్నిక





**మందమర్రి బ్రాంచ్ 4వ మహాసభలో యువతకే పూర్తి ప్రాధాన్యత..**
**సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజారెడ్డి, నరసింహారావు**

**మందమరి,డిసెంబర్29(సూర్యరేఖ)** యువతను ముందుకు తీసుకురావాలన్న ఉద్దేశంతో నూతన బ్రాంచ్ కమిటీలో యువకులకు ప్రాధాన్యత ఇస్తూ నూతన బ్రాంచ్ కమిటీని అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు,లు స్పష్టం చేశారు.పట్టణంలో యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మందమరి బ్రాంచ్ నాలుగవ మహాసభను 70మంది కార్యకర్తలతో నిర్వహించిన బ్రాంచ్ నాలుగో మహాసభకు ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ప్రధాన కార్యదర్శి వేజ్ బోర్డ్ మెంబర్ మందా నరసింహారావు హాజరై నూతన బ్రాంచ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రాంచ్ గౌరవ అధ్యక్షులుగా వడ్లకొండ ఐలయ్య అధ్యక్షులుగా సాంబారు వెంకట స్వామి, కార్యదర్శి గా అల్లి రాజేందర్,ట్రెజరర్ గా పసునూటి శ్రీకాంత్,చీఫ్ ఆర్గనైజర్ రామగిరి రామస్వామి ఉపాధ్యక్షులుగా జడల ప్రవీణ్,నామని సురేష్ ఎ.శ్రీనివాస్,డి. శ్రీనివాస్,సత్య నారాయణ సహాయ కార్యదర్శులుగా జే వెంకటేష్ డి.సురేష్ సహాయ ఆర్గనైజర్స్ గా చైతన్య రెడ్డి,నాగరాజు సయ్యద్ అమీర్ అలీ,డి హరీష్,లింగాల రమేష్ కుమార స్వామి,రాహుల్, సోషల్ మీడియా బాధ్యులుగా బి.భరత్ కె.శ్రీనివాస్, కాసిపేట1,2 గనుల ఇంచార్జ్ గా డి.గోపాల కృష్ణ, కమిటీ సభ్యులుగా ఆరిఫ్ ఆర్.శ్రీనివాస్,తిరుపతి, ఎన్.శ్రీధర్ సురేష్,సంకె వెంకటేష్,ఆదర్శ్,రాజ్ కుమార్,మహేందర్,సతీష్ సూపర్ వైజింగ్ సిబ్బంది శ్రావణ్,తిరుపతి హరీష్ శ్రీనివాస్ నవీన్ మహేష్ ఆఫీస్ నిర్వహణ ప్రవీణ్, ప్రశాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ...రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి యజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆందోళనలు పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. . కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి కార్మికులకు అలవెన్స్ లపై ఆదాయం పనులను సింగరేణి యజమాన్యమే భరించాలని వారు డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికుల మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.దీనిలో భాగంగా జనవరి 17,18 తారీకులలో పట్టణంలో నిర్వహించనున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర మహాసభలలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య,అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి,అల్లి రాజేందర్,చీఫ్ ఆర్గనైజర్ రామగిరి రామస్వామి కోశాధికారి పసునూటి శ్రీకాంత్, అన్ని గనుల పిట్ పిట్ సెక్రటరీలు, ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో యూరియా కొరత లేదు

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి,డిసెంబర్29(సూర్య రేఖ) :** కామారెడ్డి జిల్లాలో యాసంగి పంటలకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.జిల్లాలో అన్ని కౌంటర్లలో యూరియా విక్రయం ఉదయం 6 గంటల నుండి ప్రారంభమవుతుందని యూరియా కొనుగోలు చేసే రైతు ఆధార్ కార్డ్,పట్టా పాస్ బుక్ జిరాక్స్ తీసుకుని సెంటర్ కు విధిగా వెళ్లాలన్నారు.అవసరమైన కౌంటర్ల దగ్గర శామియానాను ఏర్పాటు చేసి,త్రాగు నీటి వసతిని కల్పించి యూరియా విక్రయం చేయాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ,మార్కెటింగ్ కో ఆపరేటివ్ అధికారులకు ఆదేశించారు.యూరియా అమ్మకాలను విధిగా అన్ని సెంటర్లను సందర్శించాలని వివిధ శాఖల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.యూరియా పక్కదారి పట్టకుండా మండల స్థాయి విజిలెన్స్ టీంలను ఏర్పాటు చేసుకొని అనగా తహశీల్దార్ ఎస్సై ఎంపివోతో కూడిన టీములను మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారినీ ఆదేశించారు.



యూరియాకు సంబంధించిన ఏదైనా సమస్య ఉంటే రాష్ట్ర టోల్ ఫ్రీ నెంబర్ 18005995779, జిల్లాస్థాయి టోల్ ఫ్రీ నెంబర్ 8977746047 ను అందుబాటులో ఉంచడం జరిగినదని తెలియజేశారు.యూరియా అవసరం సరఫరా వివరాలుమొత్తం అవసరమైన యూరియా: 39,645 మెట్రిక్ టన్నులుఈ రోజుకు అందిన మొత్తం పరిమాణం: 24,812 మెట్రిక్ టన్నులుఇప్పటివరకు పంపిణీ చేసిన పరిమాణం: 16,745 మెట్రిక్ టన్నులుఇంకా అవసరమైన మిగులు పరిమాణం: 14,833 మెట్రిక్ టన్నులు

## పెరువంచ సర్పంచ్ ను సన్మానించిన రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం



**ఖమ్మం,డిసెంబర్29(సూర్య రేఖ) :** కల్లూరు మండల పరిధిలోని పెరువంచ గ్రామ సర్పంచ్ గా ఇటీవల గెలుపొందిన కీసర మోహన్ రెడ్డి, సతీమణి నిర్మలను రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం తరపున సన్మానించారు. అలాగే వ్యక్తిగతంగా కొండపల్లి జగన్నాధరావు వారి శిష్యులను ఘనంగా శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.వారి పదవీకాలం చల్లగా గడవాలని నీతి నియమాలతో పని చేయాలని సర్పంచ్ అంటే ఇలా ఉండాలని,మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని గ్రామ పంచాయతీని జిల్లా స్థాయిలో అభివృద్ధి చేయాలని సూచించారు.

## కళ్ళు సీసాలో తోక పురుగులు..



**కామారెడ్డి,డిసెంబర్29(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గ బిక్కనూరు మండలం కేంద్రంలో సోమవారం కల్లుసీసాలో తోక పురుగులు కనిపించడంతో కళ్ళు ప్రియులు ఒక్కసారి అవక్కయ్యారు.ఇక్కడ మండల కేంద్రంలో ఈఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని గాంధీ చౌక్ ప్రాంతంలో ఉన్న రామాగౌడ్ కల్లు దుకాణానికి వెళ్లి పట్టణానికి చెందిన బండి వీరయ్య ఒక పెట్టే కళ్ళు సీసాలు తీసుకున్నాడు. దాంట్లోని ఐదు సీసాలో తోక పురుగులు కనిపించడంతో ఒక్కసారిగా షాకుకు గురై తాగడం మధ్యలో ఆపేశారు.వారు వెంటనే కళ్ళు బట్టికివెళ్లి సీసాలో నుంచి గ్లాసులో పోసినా కళ్ళును చూపిస్తూ ఇదేం కళ్ళు అంటూ అడగగా నేను తయారు చేసింది.కాదు తయారు చేసిన డిపో వాళ్లను అడుగు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నానని,ఈ విషయాన్ని ముస్తదారుల దృష్టికి తీసుకెళ్లగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని బాధితులు పేర్కొన్నారు.పైగా గ్లాసుల్లో పోసిన కళ్ళును ముస్యదారులకు చూపించారు.చేతిలో నుంచి గ్లాసులు గుంజుకొని పారబోశారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు రోజుల కళ్ళును తీసుకెళ్లారని నిల్వ ఉంచడం కోవడం వల్లే బియ్యంలో పారే తోక పురుగులు కళ్ళులోకి వెళ్లి ఉంటాయని దీంట్లో మా తప్పేమీ లేదని కళ్ళు ముస్తేదారులు సమాధానం దాటవేస్తున్నారు.కల్లులో తోక పురుగులు దర్శనం ఇవ్వడంతో కళ్ళు తాగే వారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.కామారెడ్డి జిల్లాలో విచ్చలవిడిగా కల్తీకల్లు అమ్ముతున్న అధికారులు అటు వైపు చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడాలని సంబంధిత శాఖను కోరారు.

## ఘోర రోడ్డు ప్రమాదం...

**ఇద్దరు మృతి గాయపడిన ముగ్గురుని ఆసుపత్రికి తరలింపు**




**ఖమ్మం,డిసెంబర్29(సూర్య రేఖ) :** లారీ ఢీకొన్న ఘటనలో కారులో ఉన్న ఇద్దరు మృతి చెందిన సంఘటన తల్లాడ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో తల్లాడ మండలం, మిట్టపల్లి సమీపంలోని శంకర్ డాబా వద్ద కల్లూరు నుంచి తల్లాడ వైపు వస్తున్న కారు తల్లాడ నుండి కల్లూరు వైపు వెళ్తున్న లారీ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు అక్కడికి అక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న స్థానిక తల్లాడ ఎస్సై వెంకటేష్, పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన మరో ముగ్గురిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారులో చనిపోయి ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం మొత్తం మార్చురీకి తరలించారు.కారులో ఉన్న వ్యక్తులు పూరి జగన్నాథ యాత్ర చేసుకొని వస్తున్నట్లు సమాచారం.కారులో చనిపోయిన చిల్లర బాలకృష్ణ (కార్ డ్రైవర్),రాయల అనిల్ లు జాఫర్ గాడ్ జనగాం జిల్లా వాసులుగా గుర్తించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తులు అజయ్,కొల్లిపాక క్రాంతి,గట్టు రాకేష్.ఈ ముగ్గురి స్వగ్రామం స్టేషన్ ఘన్పూర్ ఉప్పుగల్లు గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు.

# రిలీజ్ ముంగిట మరో ట్రైలర్.. చూశారా?




ప్రభాస్ 'రాజాసాబ్' నుంచి మరో ట్రైలర్ వచ్చేసింది. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలోనే ట్రైలర్ రిలీజ్ చేస్తారేమోనని అభిమానులు ఆశపడ్డారు కానీ ఆదికాస్త ఆలస్యమైంది. ఇప్పుడు దాన్ని విడుదల చేశారు. గతంలో తీసుకొచ్చిన ట్రైలర్‌కి ఏ మాత్రం తగ్గకుండా ఇది ఉంది. ఇందులో కామెడీ, హారర్ లాంటి ఎమోషన్స్ బాగానే చూపించారు. ఈ సినిమా.. జనవరి 9న థియేటర్లలోకి రానుంది. 8వ తేదీన రాత్రి ప్రీమియర్లు కూడా వేస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి అనుమతి వస్తే ప్రీమియర్లు, టికెట్ రేట్ల గురించి క్లారిటీ రావొచ్చు. లేదంటే మాత్రం 8వ తేదీ సెకండ్ షోల నుంచి సినిమా రిలీజ్ అవుతుంది. ఇందులో ప్రభాస్ సరసన మాళవిక, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా చేశారు. సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. మారుతి దర్శకుడు. తమన్ సంగీతమందించాడు.

# ట్రెండింగ్ రీల్‌తో.. పెళ్లి తేదీని ప్రకటించిన అల్లు శిరీష్



అల్లువారి ఇంట త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ చిన్న కుమారుడు, స్టార్ హీరో అల్లు అర్జున తమ్ముడు అల్లు శిరీష్ త్వరలో వివాహబంధంలోకి అడుగుపెట్టబోతున్న విషయం తెలిసిందే. తన ప్రియురాలు నయనిక తో అల్లు శిరీష్ నిశ్చితార్థం ఇటీవలే ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. దీంతో వీరి పెళ్లి గురించి అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో వెడ్డింగ్ డేట్‌ను అల్లు శిరీష్ అధికారికంగా ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా ఆసక్తికర వీడియో ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోన్న ఓ పాటతో అల్లు అర్హ, అల్లు అయాన్‌తో కలిసి రీల్ చేస్తూ పెళ్లి తేదీని ప్రకటించారు అల్లు శిరీష్. 'బాబాయ్ పెళ్లి ఎప్పుడు..?' అని పిల్లలు అడగ్గా.. 'మార్చి 6, 2026' అని సమాధానం ఇచ్చారు. ఆ తర్వాత 'సంగీత్ ఎప్పుడు ఉంటుంది..?' అని ప్రశ్నించగా.. 'మనం దక్షిణాదివాళ్లం.. అలాంటివి చేసుకోం' అని చెప్పారు. ఈ రీల్ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు సంతోషం వ్యక్తం చేస్తూ కామెంట్స్ పెడుతున్నారు. కాగా, శిరీష్-నయనకది ప్రేమ వివాహం. వారిద్దరికీ హీరో నితిన్ భార్య ఏర్పాటు చేసిన ఫంక్షన్‌లో తొలిసారి పరిచయం ఏర్పడింది. ఆ సమయంలో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి, ఇప్పుడు పెళ్లికి దారి తీసింది. ఇరు కుటుంబ సభ్యుల అంగీకారంతో వీరు వివాహబంధంలోకి అడుగుపెట్టనున్నారు. అల్లు శిరీష్ చివరిసారిగా 2024లో విడుదలైన యాక్షన్-కామెడీ ఫాంటసీ చిత్రం 'బడ్డీ' లో కనిపించారు.




# పెద్ది నుండి సర్‌ప్రైజ్.. అసలు ఈ నటుడిని గుర్తు పట్టలేకపోతున్నాముగా!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నేషనల్ అవార్డు విన్నర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' నుంచి మరో ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో అప్పలసూరి అనే కీలక పాత్ర ఫస్ట్ లుక్‌ను మేకర్స్ సోమవారం (డిసెంబర్ 29) విడుదల చేశారు. అయితే ఈ పోస్టర్ చూసిన అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. పోస్టర్‌లో కనిపిస్తున్న వ్యక్తి ఎవరో గుర్తుపట్టలేక చాలా మంది ఫ్యాన్స్ ముక్కున వేలేసుకున్నారు. తర్వాత అది జగపతి బాబు అని తెలిసి ఆశ్చర్యానికి లోనయ్యారు. స్టైలిష్, పవర్‌ఫుల్ పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న జగపతి బాబు, ఈసారి మాత్రం పూర్తిగా భిన్నమైన అవతారంలో దర్శనమివ్వబోతున్నారు. 'పెద్ది' సినిమాలో అప్పలసూరి పాత్ర కోసం జగపతి బాబు పూర్తిగా తన రూపాన్ని మార్చుకున్నట్లు ఈ ఫస్ట్ లుక్ స్పష్టంగా చెబుతోంది. గడ్డం, రఫ్ లుక్, కళ్లలో కనిపించే ఇంటెన్సిటీతో ఆయన పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతుందో అర్థమవుతోంది. ఈ మధ్య కాలంలో తనకు సరిపోయే బలమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న జగపతి బాబు, ఈ సినిమాలో మరో మాస్టర్‌క్లాస్ పర్ఫార్మెన్స్ ఇవ్వబోతున్నాడని టాక్. ఈ ఫస్ట్ లుక్‌ను విడుదల చేస్తూ 'పెద్ది' మూవీ టీమ్ తమ అధికారిక ఎక్స్ (ట్విట్టర్) అకౌంట్‌లో పెద్దిలో అప్పలసూరిగా అద్భుతమైన జగపతి బాబు. ఓ బలమైన, ప్రభావవంతమైన పాత్రలో అతని మాస్టర్‌క్లాస్ పర్ఫార్మెన్స్ చూడటానికి సిద్ధంగా ఉండండి. పెద్ది మార్చి 27, 2026న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది అని ట్వీట్ చేసింది. ఈ పోస్టర్‌ను రామ్ చరణ్ కూడా తన సోషల్ మీడియా అకౌంట్‌లో షేర్ చేస్తూ ప్రశంసలు కురిపించారు. "స్క్రీన్‌కు అతడు తీసుకొచ్చే ఇంటెన్సిటీ మరెవరి వల్లా సాధ్యం కాదు. జగపతి బాబు గారిని పెద్దిలో అప్పలసూరిగా చూడటం చాలా సంతోషంగా ఉంది" అని ట్వీట్ చేశారు. రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు లెజెండరీ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.




# మళ్లీ మాతృగడ్డపై ప్రియాంక మోహన్

బహుభాషా నటీనటులకు అడ్వాంటేజ్ ఏమిటంటే ఏదో ఓ భాషలో అవకాశాలు వస్తూనే ఉండటం. అలా 2016లో వంద కథే హెల్లా అనే కన్నడ చిత్రం ద్వారా కథానాయికగా పరిచయం అయిన శాండిల్ వుడ్ బ్యూటీ ప్రియాంక మోహన్. ఆ తరువాత తెలుగులో శ్రీకారం, నాని 'గ్యాంగ్ లీడర్' వంటి చిత్రాల్లో నటించే అవకాశాలను పొందారు.ఆ తరువాత వెంటనే కోలీవుడ్ ఆహ్వానించింది. ఇక్కడ డాక్టర్, డాన్ వంటి హిట్ చిత్రాల్లో నటించారు. సూర్య సరసన ఎదర్కుమ్ తుణిందవన్, ధనుష్‌తో కలిసి కెప్టెన్ మిల్లర్ చిత్రాల్లో నటించారు.

అలా ఈమె చివరిగా ధనుష్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'జాబిలమ్మ నీకు అంత కోపమా' చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్‌లో నటించారు. అదేవిధంగా తెలుగులో ఓజీ చిత్రంలో నటించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రియాంక మోహన్‌ను మళ్లీ మాతృభాష ఆహ్వానించింది. ఈమె చాలా గ్యాప్ తరువాత కన్నడంలో భారీ చిత్రంలో నటిస్తున్నారు. శివరాజ్ కుమార్, యువ నటుడు డాలీ ధనుంజయ హీరోలుగా నటిస్తున్న తాజా చిత్రం 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్..

ఇందులో నటి ప్రియాంక మోహన్ కథానాయకిగా నటిస్తున్నారు. వైశాక్ జే.ఫిలింస్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రానికి హేమంత్ ఎం.రావ్ దర్శకత్వం వహిస్తున్నారు. కాగా ఈ చిత్రంలో నటి ప్రియాంక మోహన్ ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదల చేశారు. అది ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. తాను ఇంతకుముందు నటించిన చిత్రాలకు పూర్తి భిన్నంగా నటనకు అవకాశం ఉన్న పాత్రను ఈ చిత్రంలో పోషిస్తున్నట్లు ప్రియాంక మోహన్ పేర్కొన్నారు.




# అఖండ 2తో మరోసారి సత్తా చాటిన బాలయ్య.. యూఎస్ మార్కెట్‌లో అరుదైన రికార్డు

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా, సంయుక్త మీనన్ హీరోయిన్‌గా దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన భారీ అవైటెడ్ సీక్వెల్ 'అఖండ 2' బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్‌తో దూసుకెళ్తోంది. కొన్నేళ్ల క్రితం సంచలన విజయం సాధించిన 'అఖండ'కు సీక్వెల్‌గా 'అఖండ 2: తాండవం' పేరుతో విడుదలైన ఈ చిత్రం, మిశ్రమ స్పందనలు వచ్చినప్పటికీ బాలయ్య రికార్డుల పరంపరను కొనసాగిస్తోంది. ముఖ్యంగా నార్త్ అమెరికా మార్కెట్‌లో బాలకృష్ణకు ఉన్న క్రేజ్ మరోసారి రుజువైంది. 'అఖండ 2'తో కలిపి బాలయ్య వరుసగా ఐదు సినిమాలు యూఎస్‌లో 1 మిలియన్ డాలర్ల గ్రాస్ వసూళ్ల మార్క్‌ను అందుకోవడం విశేషంగా మారింది. ఈ జాబితాలో అఖండ 1, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్, అఖండ 2 ఉన్నాయి. సీనియర్ హీరోగా ఇలా వరుసగా ఐదు సినిమాలు ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం చాలా అరుదైన రికార్డుగా నిలుస్తోంది. ఇదే కాకుండా, బాలయ్య నార్త్ అమెరికాలో మొత్తం ఆరు 1 మిలియన్ డాలర్ల సినిమాలు కలిగిన ఏకైక సీనియర్ హీరోగా కూడా రికార్డు సృష్టించారు. ఈ లిస్ట్‌లో 'గౌతమీపుత్ర శాతకర్ణి' సినిమా కూడా ఉండటం విశేషం. దీంతో టాలీవుడ్ సీనియర్ హీరోలలో యూఎస్ మార్కెట్ విషయంలో బాలకృష్ణదే స్పష్టమైన ఆధిపత్యంగా సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. క్రిటిక్స్ టాక్ ఎలా ఉన్నా, అభిమానుల మద్దతు మరియు బాక్సాఫీస్ స్థిరత్వంతో బాలయ్య తన మార్కెట్ పవర్‌ను మరోసారి నిరూపించారు. 'అఖండ 2' విజయం నందమూరి అభిమానులకు మాత్రమే కాకుండా, సీనియర్ హీరోలకూ స్ఫూర్తినిచ్చే రికార్డుగా నిలుస్తోంది. ఇక బాలయ్య ప్రస్తుతం గోపిచంద్ మలినేని దర్శకత్వంలో ప్రస్తుతం ఎన్బీకే 111 చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ కూడా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. వచ్చే ఏడాది చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రం కూడా బాలయ్యకి బంపర్ హిట్ అందిస్తుందని విశ్వసిస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,